teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 172 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 20 డిసెంబర్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.


## యూజీసీ నెట్-2025 షెడ్యూల్ విడుదల

డిసెంబర్ 31 నుంచి పరీక్షలు ప్రారంభం
ప్రతిరోజూ రెండు షిఫ్టుల్లో పరీక్ష




02

## త్వరలోనే వస్తది మంత్రి పదవి..?

- మునుగోడు ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు
- ఎమ్మెల్యే ధీమా.. కార్యకర్తల్లో కొత్త జోష్
- సీఎంపై విమర్శలు ఆపడం వెనుక హామీ ఉందా..?
- తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై ఉత్కంఠ



తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ అంశం మరోసారి రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలు ఈ చర్చకు మరింత

మిగతా 2 లో



## ఢిల్లీకి వాతావరణ శాఖ రెడ్ అలర్ట్

### దట్టమైన పొగమంచుతో అస్తవ్యస్తమైన జనజీవనం

- 150కి పైగా విమానాలు రద్దు
- మరో 200 విమానాల రాకపోకల్లో జాప్యం
- 100 మీటర్ల లోపునకే పరిమితమైన దృశ్యమానత

తీవ్రమైన పొగమంచు నేపథ్యంలో భారత వాతావరణ శాఖ దేశ రాజధాని నగరం ఢిల్లీకి రెడ్ అలర్ట్ జారీ చేసింది. శుక్రవారం ఉదయం ఢిల్లీలో 100 మీటర్ల దూరం కూడా కనిపించనంతగా దట్టమైన పొగమంచు అలుముకుంది. రోడ్డు, రైలు, విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసింది.



02



## సినిమా రంగానికి తెలంగాణ కేరాఫ్ అడ్రస్

షార్ట్ ఫిల్మ్స్ యువత కొత్త ఆలోచనలకు ప్రతిబింబాలి

హెచ్ఐఎస్ఎఫ్ఎఫ్ 2025లో మంత్రి కోమటిరెడ్డి

.. వివరాలు 2లో



## మావోయిస్ట్ పార్టీకి భారీ దెబ్బ

డీజీపీ ఎదుట 40 మంది మావోయిస్టుల లొంగిబాటు

మావోయిజం నిర్మూలనలో పోలీసుల వ్యూహాత్మక విజయం

.. వివరాలు 2లో




02

## స్పీకర్ తీరుపై బీఆర్ఎస్ ఫైర్

రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి పక్షపాతం తగదు

సభాపతి హోదాలో అన్ని పార్టీలను సమానంగా చూడాలి



## గాంధీ పేరు తొలగింపుపై కాంగ్రెస్ గర్జన

ఉపాధి హామీ పేరు మార్పుకు వ్యతిరేకంగా ఆందోళనలు

టీపీసీసీ చీఫ్ ఆధ్వర్యంలో నేడు భారీ ప్రదర్శన

02

## హైదరాబాద్‌కు ఢిల్లీ పరిస్థితి రావొద్దు




- కాలుష్య రహిత హైదరాబాద్‌పై సర్కార్ నజర్
- ఈవీ వాహనాలకు రూ. 806 కోట్ల రాయితీ
- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): ఎలక్ట్రిక్ వాహనాల తయారీదారులు, డీలర్లతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం రవాణా శాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చింది. ఢిల్లీ లాంటి

మిగతా 2 లో



## 2047 లక్ష్యం.. మీదే బాధ్యత

- పబ్లిక్ సర్వీస్ కమిషన్లే పునాదిరాళ్లని రాష్ట్రపతి స్పష్టం
- నైపుణ్యం కంటే నైతికతే ముఖ్యం
- టెక్నాలజీ నేర్పవచ్చు కానీ నీతిని నేర్పలేం
- నియామక సంస్థలకు రాష్ట్రపతి కీలక హితవు

02



## మౌనం వీడని మాజీ ఎస్ఐబి బాస్

### ప్రభాకర్ రావు కస్టడీ పొడిగింపు

### సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ

**25 వరకు ప్రభాకర్ రావును విచారించనున్న సిట్**

**క్రిస్మస్ రోజు వరకు అజ్ఞాత చీఫ్‌కు తప్పని తిప్పలు**

**సిట్ విచారణలో అంతుచిక్కని సమాధానాలు**

తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ ఎస్ఐబి చీఫ్ ప్రభాకర్ రావు పోలీస్ కస్టడీని మరో వారం రోజుల పాటు పొడిగించింది సుప్రీం కోర్టు.


తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): డిసెంబర్ 25 వరకు కస్టడీని పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది కోర్టు. డిసెంబర్ 26న కస్టడీ నుంచి విడుదల చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని చెప్పింది. విచారణకు సహకరించాలని ప్రభాకర్ రావును ఆదేశించింది సుప్రీంకోర్టు. ఫోన్ ట్యాపింగ్ కేసులో

మిగతా 2 లో

## సర్పంచ్ ఎన్నికల్లో బీసీల సంచలనం

- 50% కి పైగా స్థానాల్లో గెలుపుపై బీసీ కమిషన్ హర్షం
- జనరల్ స్థానాల్లోనూ 52.75% బీసీ అభ్యర్థుల గెలుపు
- స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు తగ్గకుండా చూడాలి
- ఈ మేరకు కమిషన్ డిమాండ్




## హైదరాబాద్ బుక్ ఫెయిర్-2025 షురూ

- పుస్తక జాతరను ప్రారంభించిన మంత్రి జూపల్లి
- ర్యాంకుల కోసం కాకుండా, జ్ఞానం కోసం పుస్తకాలు చదవాలి
- మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపు

02

# ఢిల్లీకి వాతావరణ శాఖ రెడ్ అలర్ట్



న్యూ ఢిల్లీ, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): తీవ్రమైన పొగమంచు నేపథ్యంలో భారత వాతావరణ శాఖ దేశ రాజధాని నగరం ఢిల్లీకి రెడ్ అలర్ట్ జారీ చేసింది. శుక్రవారం ఉదయం ఢిల్లీలో 100 మీటర్ల దూరం కూడా కనిపించనంతగా దట్టమైన పొగమంచు అలుముకుంది. రోడ్డు, రైలు, విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసింది. దీంతో ఢిల్లీ నుంచి బయల్దేరాల్సిన 150కి పైగా విమానాలు రద్దయ్యాయి, మరో 200 విమానాలు ఆలస్యంగా బయలుదేరుతున్నాయి. అలాగే ఉత్తర భారత్ లోని పంజాబ్, హరియాణా, ఢిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, బిహార్ రాష్ట్రాలను కూడా పొగమంచు కమ్మేసిందని ఐఎండీ పేర్కొంది. శుక్రవారం తెల్లవారుజామున ఆగ్రా, బరేలీ, అమృత్‌సర్, అంబాలా, సఫ్దర్‌జంగ్ వంటి ప్రాంతాల్లో విజిబిలిటీ జీరోకి పడిపోయింది. వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఢిల్లీ ప్రభుత్వం కఠిన చర్యలు అమలు చేస్తున్నప్పటికీ ఫలితాలు మాత్రం శూన్యంగా ఉంటున్నాయి.

# సినిమా రంగానికి తెలంగాణ కేరాఫ్ అడ్రస్

హైదరాబాద్, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ – హెచ్ఐఎస్ఎఫ్ఎఫ్ 2025లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతటి ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో నాకు పాల్గొనే అవకాశం దొరకడం ఎంతో ఆనందం కలిగించిందన్నారు. అంటేనే ఇప్పుడు సినిమా అని అన్నారు. దేశం నలుమూలల నుంచి ఫిల్మ్ మేకర్స్ ఇక్కడికి వచ్చి కొత్త క్రియేటివిటీని ప్రదర్శిస్తున్నారని తెలిపారు. షార్ట్ ఫిల్మ్స్ యువతకు స్వేచ్ఛను, సృజనాత్మకతను ఇస్తాయి. కొత్తగా ఆలోచించే, కొత్తగా ప్రయత్నించే వేదికగా ఇవి నిలుస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం సినిమా రంగానికి పూర్తి మద్దతు అందిస్తోందని వెల్లడించారు. యువ టాలెంట్‌కి అవకాశాలు, సరైన ప్లాట్‌ఫార్మ్ అందించడమే మా లక్ష్యమని పేర్కొన్నారు. మన తెలంగాణను దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా మార్చడం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. ఈ ఫెస్టివల్‌లో నార్త్ ఈస్ట్ రాష్ట్రాల ఫిల్మ్ మేకర్స్ పాల్గొనడం ఎంతో ప్రశంసనీయం. ఇది నిజంగా "మినీ ఇండియా"గా హైదరాబాద్‌ను ప్రతిబింబిస్తోందని అన్నారు. అవార్డు వచ్చినా రాకపోయినా ప్రతి ఫిల్మ్ మేకర్ కథకు విలువ ఉంది. ధైర్యంగా, హృదయాన్ని తాకే కథలు చెప్పండి. ముందుకు సాగండని సూచించారు. ఆర్గనైజింగ్ టీమ్‌కి అభినందనలు, పాల్గొన్న అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# హైదరాబాద్‌కు ఢిల్లీ పరిస్థితి రావొద్దు

మొదటి పేజీ తరువాయి

పరిస్థితి హైదరాబాద్‌కు రావద్దు అనేదే మా తాపత్రయం. అందుకే జీవో నెంబర్ 41 కింద ఈవీ పాలసీ తీసుకొచ్చాం. ఇప్పటివరకు 1,59,304 ఈవీ వాహనాలకు రాయితీ ఇచ్చాం. ఇందుకు రూ.806.35 కోట్ల వరకు ఖర్చు చేశాం. ప్రభుత్వం నష్టపోయినప్పటికీ కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షించడానికి ప్రయత్నిస్తోంది. 2047 నాటికి పూర్తిగా ఈవీ వాహనాలు కావాలనేది మా కోరిక. హైదరాబాద్ ఓఆర్ఆర్ వెలుపల పెరుగుతున్న కొత్త కాలనీల దృశ్య ప్రభుత్వం జీవో 263 తీసుకొచ్చింది. అందులో భాగంగా 20 వేల ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ఆటోలు, 10 వేల సీఎన్‌జీ ఆటోలు, 10 వేల ఎల్పీజీ ఆటోలు, 25 వేల రెట్రో ఫీటెడ్ ఎలక్ట్రిక్ ఆటోలకు అనుమతి ఇచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. నగరంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగానికి సరిపడ ఛార్జింగ్ స్టేషన్లు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈవీ పాలసీని కంపెనీలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జనవరిలో రోడ్ సేఫ్టీ కార్యక్రమం ఉంటుంది. దానిపై మీరు విస్తృత అవగాహన కల్పించాలని చెప్పారు. కంపెనీలు, డీలర్లు, ఏజెన్సీలు జనవరిలో జరిగే రోడ్ సేఫ్ మంత్ కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు. దీనిపై స్కూల్ చిల్డ్రన్‌కి కూడా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈవీ కంపెనీలు ప్రభుత్వానికి సహకరించాలి. ప్రజలు ఈవీ వాహనాలు ఉపయోగించేలా కంపెనీలు విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు.

# 2047 లక్ష్యం.. మీదే బాధ్యత

హైదరాబాద్, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): నియామకాల్లో పారదర్శకత, ప్రజల్లో విశ్వసనీయత పెంచడంపై దృష్టి సారించాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ల జాతీయ సదస్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నియామకాల్లో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని కమిషన్ ఛైర్మన్లకు స్పష్టం చేశారు. నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2047 వికసిత భారత్ లక్ష్య సాధనలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అలాగే నియామకాల్లో పారదర్శకత, నైతికత అవసరమని స్పష్టం చేశారు. నైపుణ్యాలు నేర్పవచ్చుని కానీ సమగ్రత లోపాన్ని మాత్రం భర్తీ చేయలేమన్నారు. టెక్నాలజీ సవాళ్లను ఎదుర్కొనేలా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని కమిషన్ ఛైర్మన్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు.

# హైదరాబాద్ బుక్ ఫేయిర్-2025 షురూ



హైదరాబాద్, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): పుస్తక ప్రియులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హైదరాబాద్ బుక్ ఫెయిర్–2025 ప్రారంభం అయింది. మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ డిజిటల్, సోషల్ మీడియా ఎంత పెరిగినా పుస్తకాలు చదివే విధానాన్ని ఇప్పటికీ అనేకమంది కొనసాగిస్తున్నారని అన్నారు. ఆనాటి విలువలు, ఆనాటి సంస్కారం, ఆనాటి గుణగణాలు చాలా మంది కొనసాగిస్తున్నారని అభినందించారు. పుస్తకాలు, గొప్ప వాళ్ళ పుస్తకాలు చదివితేనే స్ఫూర్తి పొందుతామన్నారు. తద్వారా ఆలోచన విధానం కూడా మారుతుందన్నారు. ఎడ్యుకేషన్ అంటే పుస్తకాలు చదవడం బట్టి కొట్టడం, ర్యాంకులో మార్కుల కోసం మాత్రమే కాదన్నారు. చరిత్ర తెలుసుకోవడం కూడా ముఖ్యమే అన్నారు. గ్రామాలలో ప్రతి ఇల్లు ఒక లైబ్రరీగా మారాలన్నారు. ఒక ఫుల్ బాటిల్‌కు పెట్టే ఖర్చుతో రెండు మూడు బుక్స్ కొనుక్కోవచ్చని చెప్పారు. అనంతరం ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ పరిపూర్ణ జ్ఞానాన్ని పొందడం పుస్తక పఠనం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. పుస్తకం చదవటం అంటేనే ఒక చరిత్రలోకి ప్రయాణం చేయడమని తెలిపారు. అనేకమంది పెద్ద మనుషులతో ప్రత్యక్షంగా సంభాషించడానికి పుస్తకం అవకాశం కల్పిస్తుందన్నారు. ఒక గొప్ప జీవితం, ఒక మంచి పుస్తకం చదివినప్పుడు కలిగిన అనుభూతిని కొందనే ఆస్వాదిస్తారని అన్నారు. అది చాలా గొప్పగా ఉంటుందని తెలిపారు. ఈసారి ఈ ప్రాంగణానికి అందెశ్రీ పేరు పెట్టడం సంతోషదాయకమన్నారు.

# త్వరలోనే వస్తది మంత్రి పదవి..?



మొదటి పేజీ తరువాయి

ఆజ్యం పోశాయి. త్వరలోనే జరగబోయే మంత్రివర్గ విస్తరణలో తనకు కచ్చితంగా చోటు దక్కుతుందని ఆయన ధీమా వ్యక్తం చేయడం కాంగ్రెస్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

**అధిష్టానం గుర్తింపుపై నమ్మకం**

ఇటీవల పార్టీ కార్యకర్తలతో జరిగిన ఒక సమావేశంలో రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవలో తాను ఎప్పుడూ ముందుంటానని, పార్టీ కోసం తాను చేసిన కృషిని అధిష్టానం గుర్తిస్తుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. త్వరలోనే మీరు శుభవార్త వింటారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు రాష్ట్ర అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తా, అని ఆయన స్పష్టం చేశారు.

**మౌనం వెనుక వ్యూహం..?**

గతంలో మంత్రి పదవి దక్కలేదని పదే పదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేసిన రాజగోపాల్ రెడ్డి, ఇటీవలి కాలంలో మౌనం పాటిస్తున్నారు. ఆయన వ్యూహాత్మక మౌనం, తాజా వ్యాఖ్యలను గమనిస్తే.. కాంగ్రెస్ అధిష్టానం నుంచి ఆయనకు స్పష్టమైన హామీ లభించి ఉంటుందని ఆయన వర్గీయులు భావిస్తున్నారు.

**సామాజిక సమీకరణాలు - నల్గొండ చిక్కుముడి**

ప్రస్తుతం మంత్రివర్గంలో రెండు ఖాళీలు ఉన్నప్పటికీ, ఐదారుగురు మంత్రులను తప్పించి కొత్తవారికి అవకాశం ఇస్తూ భారీ ప్రక్షాళన చేపడతారనే ప్రచారం జరుగుతోంది. అయితే రాజగోపాల్ రెడ్డి విషయంలో సామాజిక, ప్రాంతీయ సమీకరణాలు కీలకంగా మారాయి.

జిల్లా ప్రాతినిధ్యం: ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ఇప్పటికే కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి రూపంలో ఇద్దరు సీనియర్ మంత్రులు ఉన్నారు.

సామాజిక వర్గం: వీరిద్దరూ రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారే కావడంతో, అదే సామాజిక వర్గానికి చెందిన రాజగోపాల్ రెడ్డికి మూడో మంత్రి పదవి ఇవ్వడం కష్టసాధ్యమని విశ్లేషకులు అంటున్నారు.

**సోదరుడి స్థానంలో మార్పు..?**

రాజగోపాల్ రెడ్డికి దారి సుగమం చేసేందుకు, ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మంత్రివర్గం నుంచి తప్పించి, ఏఐసీసీ జాతీయ స్థాయి బాధ్యతలు అప్పగిస్తారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఈ నిర్ణయం కోమటిరెడ్డి కుటుంబంలో విభేదాలకు దారితీసే అవకాశం లేకపోలేదు. మంత్రి పదవి కోసం రాజగోపాల్ రెడ్డి పట్టుదలగా ఉన్న నేపథ్యంలో, కాంగ్రెస్ హైకమాండ్ ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. దీనిపై స్పష్టత రావాలంటే అధికారిక ప్రకటన వెలువడే వరకు వేచి చూడాల్సిందే.

## గాంధీ పేరు తొలగింపుపై కాంగ్రెస్ గర్జన



హైదరాబాద్, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): జాతీయ ఉపాధి హామీ చట్టం పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించి 'వికసిత్ భారత్ జి.రామ్.జి' పేరిట కొత్త పథకాన్ని తీసుకురావాలని బీజేపీ చేస్తున్న ప్రయత్నాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని ఏఐసీసీ పిలుపునిచ్చిన నేపథ్యంలో టీపీసీసీ కార్యాచరణను ప్రకటించింది. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈరోజు ఉదయం 10 గంటలకు సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రి సమీపంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద టీపీసీసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రాలు, గాంధీపై పాటలతో బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రదర్శన చేపడతామని వెల్లడించారు. అదేవిధంగా ఆదివారం నాడు జిల్లాల కేంద్రాల్లో కూడా ఇదే తరహా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు టీపీసీసీ పేర్కొంది. గాంధీ పేరును తొలగించే కుట్రలను ప్రజలు గుర్తించి వ్యతిరేకించాలని కాంగ్రెస్ పార్టీ కోరింది.

# మావోయిస్ట్ పార్టీకి భారీ దెబ్బ

హైదరాబాద్, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): నక్సలిజాన్ని రూపుమాపేందుకు, మావోయిస్టులను ఏరివేసేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఎంతోమంది మావోలు భద్రతబలగాల ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. మరికొందరు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 40 మంది మావోయిస్టులు లొంగిపోయారు. డీజీపీ సమక్షంలో జనజీవన స్రవంతిలో మావోయిస్టులు కలిసిపోయారు. లొంగిపోయిన వాళ్లలో ముగ్గురు రాష్ట్రస్థాయి లీడర్లు, కొందరు హిడ్మా బెటాలియన్ కమాండర్స్ ఉన్నారు. లొంగిపోయిన వారిలో కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు, ఇద్దరు తెలంగాణ వాసులు ఉన్నారు. మిగతా మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారిగా డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు. మావోయిస్టుల వద్ద నుంచి 24 తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు సెంట్రల్ విజన్ కమాండర్లు ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. తెలంగాణ పోలీసుల మేజర్ ఆపరేషన్ సక్సెస్ తో మావోయిస్ట్ పార్టీ కి మరో ఎదురు దెబ్బ తగిలినట్లైంది.

# మౌనం వీడని మాజీ ఎస్ఐబి బాస్



మొదటి పేజీ తరువాయి

డిసెంబర్ 18తో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ ముగిసింది. వారం రోజుల పాటు ప్రభాకర్ రావును విచారించింది సిట్. అయితే విచారణలో నోరు ప్రభాకర్ రావు నోరు విప్పడం లేదు. కీలక సమాచారం ఏదీ ఇవ్వలేదని సిట్ తెలిపింది. నిబంధనల ప్రకారమే పనిచేశానని ప్రభాకర్ రావు పోలీసుల విచారణలో చెబుతున్నారు. ఫోన్ ట్యాపింగ్ అధికారుల ఆదేశాలతోనే చేశానన్నాడు ప్రభాకర్ రావు. రాజకీయ నేతలు, బిజినెస్ మెన్, జర్నలిస్టుల ఫోన్ల ట్యాపింగ్‌పై ప్రభాకర్ రావు స్పష్టత ఇవ్వ లేదు. రివ్యూ కమిటీ అనుమతితోనే ట్యాపింగ్ జరిగిందని సమాధానం ఇచ్చాడు. హార్డ్‌డిస్కులు ధ్వంసం నిబంధనల ప్రకారమేనని చేశానని ప్రభాకర్ రావు చెప్పాడు. ఈమెయిల్, క్లౌడ్ డేటాలో వ్యక్తిగత సమాచారం మాత్రమే డిలీట్ అయిందన్నాడు. ట్యాపింగ్ డివైజ్‌లు అమెరికాలోనే మరిచి పోయానని విచారణలో చెప్పాడు ప్రభాకర్ రావు. ఈ వారం రోజుల విచారణ వివరాలను శుక్రవారం రోజున సుప్రీం కోర్టుకు పూర్తి నివేదిక ఇచ్చింది సిట్. ప్రభాకర్ రావు విచారణకు సహకరించడం లేదని కోర్టుకు తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు ప్రభాకర్ రావు కస్టడీని వారం రోజులు పొడిగించింది. ఫోన్ ట్యాపింగ్‌పై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన తర్వాత సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఐదుగురు సభ్యులతో స్పెషల్ టీమ్‌ను ఏర్పాటు చేశారు. వెస్ట్‌జోన్ డీసీపీ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి కేసును దర్యాప్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న అసలు సూత్రదారులు ఎవరనేది ఇప్పటికే స్పెషల్ టీమ్ ప్రాథమిక సమాచారం సేకరించింది. సిటీ టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు కన్‌ఫెషన్ స్టేట్‌మెంట్‌లో పలువురు కీలక నేతల పేర్లు పరోక్షంగా వెల్లడయ్యాయి. ఇప్పుడు డీజీపీ అధికారికంగా స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్)ను ఏర్పాటు చేశారు. కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ, ఇతర నిందితుల వాంగ్మూలాలు, సేకరించిన సాంకేతిక ఆధారాలతో సజ్జనార్ సిట్ మరింత లోతుగా దర్యాప్తు చేయనుంది.

# యూజీసీ నెట్-2025 షెడ్యూల్ విడుదల

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): యూజీసీ నెట్–2025 అభ్యర్థులకు కీలక అప్డేట్ వచ్చింది. యూజీసీ–నెట్ పరీక్ష ప్రధానంగా భారతీయ విశ్వవిద్యాలయాలు, కళాశాలలలో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ అవార్డు, అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియామకం నిర్వహించడం జరుగుతుంది. ఇదిలా ఉంటే తాజాగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ యూజీసీ–నెట్ డిసెంబర్ 2025 పరీక్షకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను అధికారికంగా విడుదల చేసింది. షెడ్యూల్ ప్రకారం యూజీసీ–నెట్ (2025) పరీక్షలు ఈ నెల 31వ తేదీ నుంచి జనవరి 7వ తేదీ వరకు నిర్వహిస్తారు. అభ్యర్థులకు సబ్జెక్టుల వారీగా పరీక్ష తేదీలు ఎన్టీయే అధికారిక వెబ్ సైట్‌లో పొందుపరిచారు. ప్రతి సబ్జెక్ట్‌కు వేర్వేరు తేదీల్లో పరీక్షలు జరుగుతాయి. ఈ తరుణంలో అభ్యర్థులు తమ సబ్జెక్ట్‌కు సంబంధించిన తేదీని జాగ్రత్తగా చెక్ చేసుకోవాలని ఎన్టీయే సూచించింది. ఈ క్రమంలో యూజీసీ–నెట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్టీఏ అధికారిక వెబ్‌సైట్ https://ugcnet.nta.nic.in ను క్రమం తప్పకుండా సందర్శించాలని సూచించారు. ఇక, ఈ పరీక్షను కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో నిర్వహిస్తారనే విషయం తెలిసిందే. షిఫ్ట్‌ల ప్రకారం ఈ పరీక్షలు నిర్వహిస్తారు. షిఫ్ట్–1 ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, షిఫ్ట్–2 మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి.

# కరకట్ట నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క



ఏటూరునాగారం, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర నీటిపారుదల ఆయకట్టు శాఖ ద్వారా సుమారు కోటి 95 లక్షల రూపాయలతో బుటారం జంపన్నవాగు కరకట్ట నిర్మాణానికి ఈ రోజు రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వరదలు వచ్చినప్పుడు జంపన్నవాగు ఉధృతంగా ప్రవహించి బుటారం గ్రామం ముంపుకు గురి అయ్యేది అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం కరకట్ట నిర్మిస్తారని హామీ ఇచ్చి ఈ రోజున కరకట్ట నిర్మాణానికి కోటి 95 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేయడం జరిగిందని తొందరలోనే కరకట్ట నిర్మాణం పూర్తి చేసి గ్రామానికి వరద నుండి ఎలాంటి ప్రమాదం రాకుండా చర్యలు తీసుకుంటామని గ్రామస్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి గారు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల నాయకులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు





# వరదలు, పరిశ్రమల ప్రమాదాల నివారణపై మాక్ ఎక్సర్సైజ్



జనగాం జిల్లా, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వరదలు, పరిశ్రమల ప్రమాదాల నివారణపై ఈనెల 22న నిర్వహించు మాక్ ఎక్సర్సైజ్ గురించి శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఎన్ డిఎంఏ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ) డైరెక్టర్ సుధీర్ బాల్, తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా %జూ% రామకృష్ణారావు మాట్లాడుతూ వరదలు, పరిశ్రమల, రహదారుల ప్రమాదాలే కాక వివిధ రకాలుగా జరిగే విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, ముందు జాగ్రత్తలపై సంబంధిత శాఖల యంత్రాంగానికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. వరదల సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడం, వరద నీటిలో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి రిలీఫ్ క్యాంపులలో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందన్నారు. వివిధ ప్రమాదాల్లో గాయపడ్డ క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య బృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విపత్తు సమయంలో నీటిపారుదల, విద్యుత్, రహదారుల, పోలీస్, వైద్య, పౌరసరఫరాల, తదితర శాఖల అధికారులు సమన్వయంతో పని చేసేందుకు ఏటా మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వీసీ కి ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, రెవిన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, అగ్ని మాపాక, పంచాయతీ రాజు తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు

# అశ్వాపురం మండలంలో కాంగ్రెస్ జెండా

**ప్రజల ఆశయాలకు అఖండ మద్దతు**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): అశ్వాపురం మండలం వ్యాప్తంగా నిర్వహించిన గ్రామపంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రజల స్పష్టమైన తీర్పుతో ఘన విజయాన్ని సాధించారు. ఈ ఫలితాలు గ్రామ స్థాయి నుంచి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా అశ్వాపురం ప్రజలు ఇచ్చిన విశ్వాసానికి ప్రతిబింబంగా నిలిచాయి. ప్రజల హృదయాల్లో కాంగ్రెస్ పార్టీకి ఉన్న స్థానం మరోసారి రుజువైంది. ఈ చారిత్రక విజయాన్ని పురస్కరించుకుని నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లకు ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు పాల్గొని, ప్రజాప్రతినిధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సభంతా ఉత్సాహం, గౌరవం, గర్వంతో నిండిపోయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది కాంగ్రెస్ పార్టీ విజయం మాత్రమే అశ్వాపురం ప్రజల విజయం. గ్రామాల అభివృద్ధి కోసం, ప్రజలకు న్యాయం కోసం కాంగ్రెస్‌ను నమ్మిన ప్రజలకు ఇది తగిన ఫలితం. ప్రజల మధ్యే ఉండి, ప్రజల సమస్యల పరిష్కారానికే రాజకీయాలు చేయాలనే మా ఆలోచనకు ఇది ముద్ర," అని స్పష్టం చేశారు. ఇంకా మాట్లాడుతూ ప్రజలు మనపై పెట్టిన నమ్మకం ఎంతో గొప్పది. ఆ నమ్మకాన్ని వృథా చేయకుండా గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్‌గా ఎన్నికైన ప్రతి ఒక్కరూ పదవిని కాదు సేవను ముందుంచాలి. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరేలా నిజాయితీగా పనిచేయాలి, అని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ మాటలతో కాదు. పనులతో పాలన చేస్తుంది. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమగ్ర అభివృద్ధే మా లక్ష్యం. అశ్వాపురం మండలాన్ని అభివృద్ధిలో ముందువరుసలో నిలిపేందుకు మీతో పాటు నేను ఎప్పుడూ ఉంటాను, అని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ప్రజాస్వామ్యానికి, గ్రామ పాలనకు మరింత బలాన్ని చేకూర్చిందని, కాంగ్రెస్ పార్టీపై ప్రజల విశ్వాసం మరింత బలపడిందని నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, గాదే కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, భూ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు ఖదీర్ గారు, బీసీ సెల్ అధ్యక్షులు బచ్చు వెంకటరమణ, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్, బట్ట సత్యనారాయణ, తూము వీర రాఘవులు, మండలం ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల గుండె చప్పుడు – కాంగ్రెస్ గెలుపు
ప్రజల విశ్వాసమే మా బలం – కాంగ్రెస్ పార్టీ
మాటలు కాదు… పనులే మా గుర్తింపు
గ్రామాభివృద్ధే లక్ష్యం – కాంగ్రెస్ సంకల్పం.

# కరాటే గిన్నిస్ వరల్డ్ రికార్డు కొట్టిన మైనారిటీ గురుకుల విద్యార్థిని

**అసియాను మంత్రి సురేఖ అభినందన**




వరంగల్ జిల్లా, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ విద్యా సంస్థలో చదువుతున్న విద్యార్థిని మహమ్మద్ అసియా ఇటీవల చెన్నైలో జరిగిన కరాటే పోటీలో గిన్నిస్ రికార్డు సొంతం చేసుకున్న విషయం తెలియడంతో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, తన పర్యటనలో భాగంగా శుక్రవారం సదరు హన్మకొండ మైనారిటీ విద్యా సంస్థకు వెళ్ళి అసియాను అభినందించారు. ఈ సందర్భంగా గిన్నిస్ రికార్డు పత్రాన్ని అసియా, మంత్రి సురేఖకు చూపించి వివరాలు తెలిపారు. తమిళనాడులోని చెన్నై అక్టోబర్ 5వ తారీఖున జరిగిన కరాటే పోటీ ప్రదర్శనలో సుమారు మూడు వేల మంది కరాటే ఛాంపియన్లతో 17 మంది సమన్వయకర్తల మధ్య కేవలం 863 మంది మాత్రమే క్వాలిఫై అయినట్టు తెలిపారు. అయితే, తెలంగాణకు సంబంధించిన అసియా మైనారిటీ గురుకుల విద్యా సంస్థలో చదువుతుండటం విశేషమని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరింత శిఖరాలకు వెళ్లాలని ఆశీర్వదించారు. అందుకోసం ఏమైనా ఇబ్బందులు ఉంటే తమను సంప్రదించాలని మంత్రి సురేఖ ఆమెకు సూచించారు.

# యూరియా బుకింగ్ యాప్ పై సమావేశాలు నిర్వహించాలి



జనగాం జిల్లా, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): యూరియా బుకింగ్ యాప్ వినియోగం గురించి ప్రతి మండలంలో మండల స్థాయి సమన్వయ సమావేశాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో యూరియా బుకింగ్ యాప్ పైన తీసుకోవలిసిన చర్యల గురించి సంబంధిత అధికారులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గూగుల్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

మండల స్థాయి సమావేశాలకు తహసీల్దార్, ఎంపీడీవో, మండల వ్యవసాయ అధికారి తప్పనిసరిగా హాజరై సమన్వయంతో పని చేయాలని సూచించారు. అదేవిధంగా, ప్రతి యూరియా విక్రయ కేంద్రానికి ఒక వ్యవసాయ శాఖ అధికారిని ట్యాగ్ చేయాలని, యాప్ ప్రారంభ దశలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలు, రైతుల సందేహాలు మరియు డీలర్ల ఇబ్బందులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ AEOలకు ప్రత్యేకంగా ఆదేశిస్తూ గ్రామ స్థాయిలో రైతులకు యూరియా బుకింగ్ యాప్‌పై విస్తృత అవగాహన కల్పించాలని... రైతులు యాప్‌ను పూర్తిగా అలవాటు చేసుకునే వరకు నిరంతరం మార్గనిర్దేశం చేయాలన్నారు. ఈ యూరియా బుకింగ్ యాప్ అమలుతో యూరియా పంపిణీలో పారదర్శకత పెరిగి, దుర్వినియోగానికి అడ్డుకట్ట పడుతుందని, రైతులకు సమయానికి యూరియా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. EGS ద్వారా చెల్లింపులకు సంబందించి గ్రౌండింగ్ అయిన అన్ని ఇందిరమ్మ ఇళ్లకు (బేస్మెంట్ స్థాయిలో 40 రోజులు మరియు రూఫ్ లెవెల్ స్థాయిలో 50 రోజులు) EGS చెల్లింపుల కోసం మంజూరు పొందాలని పరిపాలన అనుమతులు తీసుకున్న తర్వాత వాటికి మస్టర్లు రూపొందించి 90 రోజుల కు గాను EGS చెల్లింపులు ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలన్నారు. ప్రారంభం కాని ఇందిరమ్మ ఇళ్లను మళ్లీ పరిశీలించాలన్నారు. అర్హత గల ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులకు వెంటనే ఇసుక కూపన్లు జారీ చేయాలన్నారు. ఈ గూగుల్ మీటింగ్ లో..అదనపు కలెక్టర్ లు RDOలు, తహసీల్దార్ లు,ఎంపీడీఓ s,DAO, PD హౌసింగ్, మండల స్పెషల్ ఆఫీసర్స్, MAOలు పాల్గొన్నారు

# ఏపీ పోలీసులుగా సెలెక్ట్ అయిన అభ్యర్థులను ప్రశంసించిన కమాండెంట్




మామూనూరు, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రత్యేక పోలీస్ మామునూరు 4వ బెటాలియన్ కు చెందిన పోలీస్ కానిస్టేబుల్స్ ఇటీవల విడుదలైన ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ నోటిఫికేషన్ కు ఆంధ్రప్రదేశ్ కు చెందిన అభ్యర్థులు ఎన్నికయ్యారు. వీరు సెలెక్ట్ అయినందుకు 4వ బెటాలియన్ కమాండెంట్ శివప్రసాద్ రెడ్డి వీరిని బెటాలియన్ హెడ్ క్వార్టర్స్ నందు అభినందించారు. వీరు తెలంగాణ పోలీసులుగా ఎలా అయితే విధులు నిర్వర్తించారో అలాగే ఆంధ్రప్రదేశ్ లో కూడా క్రమశిక్షణతో, విధినిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా నిబద్ధతతో, అంకితభావంతో ప్రజలకు మంచి చేయాలని తెలియజేసారు.ఇలాగే వీరు జీవితంలో ఉన్నత స్థానానికి వెళ్లాలని కోరుకుంటున్నానని తెలియజేసారు.

# ప్రభుత్వం మెచ్చిన జిల్లా ఏజెన్సీ ఆసుపత్రి సేవలు

## ఏజెన్సీలో సేవలు అందిస్తున్నారని మంత్రి దామోదర కితాబు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): భద్రాద్రి జిల్లాలో ని ఏజెన్సీ ప్రాంతాల్లో టీవీవీపీ ఆసుపత్రులలో అద్భుతమైన సేవలు అందిస్తున్నారని, సిబ్బంది చాలా అంకిత భావం తో మెరుగైన పనితీరు కనబరిచి, ఇతర జిల్లాలకి స్ఫూర్తి దాయకంగా సేవలు అందిస్తున్నారని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నర్సింహా భద్రాద్రి జిల్లా టీవీవీపీ ఆసుపత్రుల పనితీరు పై ప్రశంసలు కురిపించారు. డీ సి హెచ్ ఎస్ డా రవి బాబు తో పాటు చర్ల , మణుగూర్, భద్రాచలం, ఎల్లందు , అశ్వారావుపేట ఆసుపత్రుల సిబ్బంది ని సచివాలయానికి ఆహ్వానించి హెల్త్ సెక్రటరీ క్రిస్టినా తో కలిసి జ్ఞాపికలు అందించి అభినందనలు తెలియజేశారు. చర్ల లాంటి మారుమూల ప్రాంతంలో లో సైతం అందుబాటులో ఉన్న వసతులతో మెరుగైన వైద్యం అందిస్తున్నారని, చర్ల స్ఫూర్తితో ఇతర జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో సైతం ఇదే తరహా వైద్య సేవలు అందుబాటులోకి తీసుకోనిరావడానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇటీవల చర్ల ఆసుపత్రిలో లో వైద్య సదుపాయాల పై జాతీయ పత్రికలో ప్రధాన శీర్షికల్లో ప్రచురించిన వార్తల ఆధారంగా మంత్రి భద్రాద్రి ఏజెన్సీ లోని ఆసుపత్రుల సేవలపై స్పందించారు. ఆసుపత్రుల సూపరింటెండ్లు వారి సిబ్బంది చాలా కష్టపడి నిబద్ధత తో పనిచేస్తున్నారని, జిల్లాలోని నలుమూలల ఆసుపత్రుల బాగా అభివృద్ధి చెందాయని, నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతం అయినప్పటికీ ఎన్నో సవాళ్లని ఎదుర్కొని జిల్లా లోని అన్ని ఆసుపత్రులను ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా సేవలు అందించే దిశగా కృషి చేసి ప్రభుత్వ ఆసుపత్రుల పై ప్రజలకి నమ్మకం కలిగేలా చేసిన జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ జి రవి బాబు ని ప్రత్యేకంగా అభినందించారు.

# వాటర్ సమస్యని వెంటనే పరిష్కరించండి

## చరవాణిలో అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే



డోర్నకల్, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): డోర్నకల్ వాటర్ సమస్య గురించి డిఇ నవీన్ తోని ఏఈ శృతి గారితోని మాట్లాడడం జరిగింది. స్థానిక మున్సిపల్ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారిని కలిసి డోర్నకల్ సమస్యలు వివరించడం జరిగింది. వారు చరవాణిలో ఎమ్మెల్యేతో కూడా మాట్లాడించడం జరిగింది అధికారులకు ఎమ్మెల్యే కూడా అధికారికంగా ఆదేశించారు. పని పూర్తి చేయాలని రాబోయే ఎండా కాలంలో ఎట్టి పరిస్థితుల్లో కూడా వాటర్ సమస్య రావద్ద ని అధికారులకు తెలియజేయడం జరిగింది ఎమ్మెల్యే ఆదేశాలతో సానుకూలంగా స్పందించిన డిఈ పట్టణ కాంగ్రెస్ ప్రతినిధులతో మాట్లాడుతూ నీళ్ల లేని ప్రాంతాలకు వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని అందిస్తామ ని స్థానికంగా ఉన్న మోటార్ల ద్వారా ట్యాంకులకు వాటర్ సప్లై అందించి తద్వారా ప్రజలకు నీటి సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. పాలేరు గ్రిడ్ దగ్గర భగీరథ మోటర్లు రిపేర్ అవడంతో ఈ సమస్య వచ్చిందని అందువల్లనే వాటర్ ఇబ్బందువుతుందని ఆ మోటర్లు రిపేర్ అయ్యే వరకు మరి కొంత సమయం పడుతుంది అని అందు వలన స్థానికంగా ఉన్న మోటార్లను వినియోగించుకొని మున్నేరు నుంచి అలాగే స్థానిక బావుల నుంచి నీటిని తోడి ప్రజలకు అందిస్తామని తెలియజేశారు.

# విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్‌లకు ప్రణాళిక సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): వరదలు, పరిశ్రమలలో సంభవించే ప్రమాదాలను సమర్థవంతంగా నియంత్రించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధించి జిల్లాల్లో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ మాక్ ఎక్సర్సైజ్‌లు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ (ఎన్‌డిఎంఏ) ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు, ఎన్‌డిఎంఏ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులకు వరదలు, పరిశ్రమ ప్రమాదాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వీడియో అవగాహన సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మలతో కలిసి ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మరియు ఎన్‌డిఎంఏ అధికారులు మాట్లాడుతూ, జిల్లాలలో వరదలు లేదా పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు అధికార యంత్రాంగం వేగంగా, సమన్వయంతో స్పందించేందుకు ముందస్తు సిద్ధత ఎంతో అవసరమని తెలిపారు. దీనిలో భాగంగా ప్రతి జిల్లాలో విపత్తుల నిర్వహణకు సంబంధించిన మాక్ ఎక్సర్సైజ్‌లు నిర్వహించి, అందుకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే సమీక్షించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ, ఇటీవల వాతావరణ మార్పుల కారణంగా తక్కువ సమయంలో భారీ వర్షాలు కురిసి ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయని, వీటి వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. వరదల సమయంలో ప్రజలకు సకాలంలో సహాయం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకు ప్రణాళికాబద్ధంగా సిద్ధంగా ఉండాలని తెలిపారు. అలాగే పరిశ్రమ ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు పాటించాల్సిన ప్రామాణిక విధానాలపై (ఎస్.ఓ.పి.) స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించుకోవాలని సూచించారు. ప్రతి పరిశ్రమలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో పాటు, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ , గోదావరి పరివాహక ప్రాంతంలో వరదలు సంభవించినప్పుడు జిల్లాలో చేపడుతున్న ముందస్తు మరియు తక్షణ చర్యలను వివరించారు. వరదల అంచనాల విధానం, ముందస్తు హెచ్చరికల జారీ, కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు, పునరావాస కేంద్రాల నిర్వహణ, లోతట్టు ప్రాంతాలలో శాశ్వత పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ అధికారులకు వివరించారు. అనంతరం కలెక్టర్ అధికారులకు జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరదలు, పరిశ్రమలలో సంభవించే భారీ ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం సమన్వయంతో స్పందించేలా మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, మిషన్ భగీరథ ఈఈ నలిని, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, ఇరిగేషన్ ఈజీ అర్జున్ రావు, ఆర్ అండ్ బి శాఖ ఈఈ నాగేశ్వర రావు, డి సెక్షన్ సూపర్డెంట్ వెంకటేశ్వర్లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం అభివృద్ధి సుందరీకరణ విగ్రహాలను ఆవిష్కరించిన మంత్రి సీతక్క



తాడ్వాయి, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): తాడ్వాయి మండల కేంద్రంలోని మేడారం జంక్షన్ లో అభివృద్ధి సుందరీకరణలో భాగంగా ఆదివాసీ మహిళల నృత్యాల విగ్రహాలు, ఆదివాసీలు ఉపయోగించిన బాణం విగ్రహాలను పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ వారి ఆధ్వర్యంలో సుమారు 38 లక్షలతో నిర్మించిన విగ్రహాలను రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తాడ్వాయి నుండి మేడారం వెళ్ళే జంక్షన్ లో ఆదివాసీల నృత్యాలకు సంబంధించిన విగ్రహాలు మరియు బాణాల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని రాబోయే రోజుల్లో కూడా మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అర్రెం లచ్చు పటేల్ జిల్లా అధికారులు మండల కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విచక్షరహితంగా కొట్టిన ఉపాధ్యాయురాలని సస్పెండ్ చేయాలి

## విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఇంచార్జి ప్రిన్సిపాల్

### మంద శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి



పరకాల, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): పరకాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ ఆత్మకూరు గురుకులంలో తొమ్మిదవ తరగతి చదువుతున్న నివేదిత అనే విద్యార్థిని విచక్ష రహితంగా చెయ్యి విరిగేలా కొట్టిన ఉపాధ్యాయురాలిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు శుక్రవారం రోజున ఎస్ఎఫ్ఐ బృందం గురుకులన్నీ సందర్శించి విద్యార్థిని పమర్శించారు. అనంతరం గురుకులం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ నిన్నటి రోజున విద్యార్థిని కొడితే ఈరోజు విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేశారన్నారు రోజురోజుకు పరకాల గురుకులంలో ఘటనలు పెరిగిపోతున్నాయి అన్నారు విద్యార్థి గ్రౌండ్లో గేమ్స్ ఆడుకున్న సమయంలో ఉపాధ్యాయురాలు చెప్పిన మాట వినకపోవడంతో విద్యార్థి నివేదతను విచక్షణ రహితంగా చేయి విరిగేలా కొట్టడం సరికాదన్నారు విద్యార్థులకు తల్లిదండ్రుల స్థానంలో ఉండి మంచి చెడు చెప్పవలసిన ఉపాధ్యాయులే ఇలా చేయడం సరికాదన్నారు విద్యార్థుల తోటి గురుకులంలో వాష్రూమ్స్ రూమ్స్ క్లాస్ రూమ్స్ కడిపిస్తున్నారు ఉడిపిస్తున్నారు విద్యార్థులకు మెనూ ప్రకారం కూడా భోజనం పెట్టడం లేదన్నారు ఈ విషయంపై ఇన్చార్జి ప్రిన్సిపాల్ తో మాట్లాడితే విద్యార్థుల తల్లిదండ్రులను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు పరకాల పట్టణంలో ఉన్నటువంటి గురుకులంలో గత మూడు నాలుగు నెలల క్రితమే ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు పరకాల పట్టణంలో ఉన్నటువంటి గురుకులాలలో రోజురోజుకు వింత ఘటనలు ఎదురవుతున్నాయన్నారు ఇంత జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే గారు జిల్లా కలెక్టర్ ఆర్ సి ఓ డిసిఒ విద్యశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు వెంటనే స్థానిక ఎమ్మెల్యే అధికారులు గురుకులన్నీ సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే విద్యార్థిని చేయి విరిగేలా కొట్టిన ఉపాధ్యాయురాలిని వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురుకులం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జస్వంత్ జిల్లా కమిటీ సభ్యులు పవన్ కుమార్ విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహస్వామి ధర్మ ప్రచార రథానికి స్వాగతం పలికిన కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): ధర్మ ప్రచారంలో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న సందర్భంగా మొట్టమొదటిసారిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు విచ్చేసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ధర్మ ప్రచార రథానికి ఐ.డి.ఓ.సి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్వాగతం పలికి శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. రథం ముందు కొబ్బరికాయ కొట్టి ధర్మ ప్రచారాన్ని ప్రారంభించారు. శనివారం జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ రామాలయంలో నిర్వహించే శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధర్మ ప్రచారంలో భాగంగా శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి రథం మొట్ట మొదటి సారి భూపాలపల్లి జిల్లాకు రావడం చాలా సంతోషమైన విషయం అని ధర్మ ప్రచారం ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీవో రవి, కార్యాలయ ఏ.వో మురళీధర్ రావు, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో బీసీల సంచలనం

**50% కి పైగా స్థానాల్లో గెలుపుపై బీసీ కమిషన్ హర్షం**

**జనరల్ స్థానాల్లోనూ 52.75% బీసీ అభ్యర్థుల గెలుపు**

**స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు తగ్గకుండా చూడాలి**

**ఈ మేరకు కమిషన్ డిమాండ్**




హైదరాబాద్, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థుల అత్యధిక సంఖ్యలో గెలుపుపై బీసీ కమిషన్ హర్షం వ్యక్తం చేసింది. గ్రామ పంచాయతీ ఎన్నికలల్లో బీసీలు అత్యధికంగా గెలుపొందడం పట్ల తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అన్న ప్రకారం 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోయినా, జనరల్ స్థానాల్లో బీసీ అభ్యర్థులు 52.75% గెలవడం బీసీలలో చైతన్యానికి నిదర్శనం అని వారు తెలిపారు. రాష్ట్రం మొత్తంగా బీసీ అభ్యర్థులు 39.51% గెలిచినా గిరిజన జిల్లాలను మినహాయిస్తే ఇది 45.25%గా తేలుతుందన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్లు వ్యతిరేకించే వారికి ఇకనైనా కనువిప్పు కలగాలన్నారు. 18 జిల్లాలల్లో 45%నికి పైగా, 10 జిల్లాలలో 50%నికి పైగా బీసీ సర్పంచులే కావడం ఆనందదాయకం అన్నారు.

ఇకనైనా కోర్టుల సాకులు చూపి జడ్పీటీసీ, ఎంపీటీసీ లో బీసీల రిజర్వేషన్లు 42% కంటే తగ్గకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ఈ ఎన్నికల ఫలితాలను కేంద్రం దృష్టికి తెచ్చి, ఒత్తిడిని పెంచి, రాజ్యాంగ 9వ షెడ్యూల్డ్‌లో ఈ అంశం పొందుపరిచే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రిష్ణమూర్తి కేసులో 50% దాటవద్దని ఇచ్చిన 5 సభ్యుల ధర్మాసనం తీర్పును సుప్రీంకోర్టులో ఛాలెంజ్ చేసి, 7 గురు సభ్యుల విస్తృత ధర్మాసనాన్ని ఏర్పాటుచేసి పునఃపరిశీలన చేయాలని రివిజన్ పిటిషన్ వేయాలని వెల్లడించారు.

## విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్‌లకు ప్రణాళిక సిద్ధం చేయాలి


**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): వరదలు, పరిశ్రమలలో సంభవించే ప్రమాదాలను సమర్థవంతంగా నియంత్రించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధించి జిల్లాల్లో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ మాక్ ఎక్సర్సైజ్‌లు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ (ఎన్‌డిఎంఎ) ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు, ఎన్‌డిఎంఎ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులకు వరదలు, పరిశ్రమ ప్రమాదాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వీడియో అవగాహన సమావేశంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె అనిల్ కుమార్ లతో కలిసి ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మరియు ఎన్‌డిఎంఎ అధికారులు మాట్లాడుతూ, జిల్లాలలో వరదలు లేదా పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు అధికార యంత్రాంగం వేగంగా, సమన్వయంతో స్పందించేందుకు ముందస్తు సిద్ధత ఎంతో అవసరమని తెలిపారు. దీనిలో భాగంగా ప్రతి జిల్లాలో విపత్తుల నిర్వహణకు సంబంధించిన మాక్ ఎక్సర్సైజ్‌లు నిర్వహించి, అందుకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే సమీక్షించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ ఇటీవల వాతావరణ మార్పుల కారణంగా తక్కువ సమయంలో భారీ వర్షాలు కురిసి ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయని, వీటి వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. వరదల సమయంలో ప్రజలకు సకాలంలో సహాయం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకు ప్రణాళికాబద్ధంగా సిద్ధంగా ఉండాలని తెలిపారు. అలాగే పరిశ్రమ ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు పాటించాల్సిన ప్రామాణిక విధానాలపై (ఎస్.ఓ.పి.) స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించుకోవాలని సూచించారు. ప్రతి పరిశ్రమలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో పాటు, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని తెలిపారు. వరదలు సంభవించినప్పుడు జిల్లాలో ముందస్తు మరియు తక్షణ చర్యలు, వరదల అంచనాల విధానం, ముందస్తు హెచ్చరికల జారీ, కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు, పునరావాస కేంద్రాల నిర్వహణ, లోతట్టు ప్రాంతాలలో శాశ్వత పరిష్కారానికి పటిష్టమైన ప్రణాళిక చర్యలని చేపట్టాలని అన్నారు. అనంతరం కలెక్టర్ అధికారులకు జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరదలు, పరిశ్రమలలో సంభవించే భారీ ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం సమన్వయంతో స్పందించేలా మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఎస్పీ తిరుపతి రావు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి, ఆర్.అండ్ బి ఈ ఈ భీములా నాయక్, సిపిఓ అశోక్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల బంగారం మాయం కేసు

**ఈడీ దర్యాప్తునకు కేసు అప్పగింత**



**తిరువనంతపురం, డిసెంబరు 19:** శబరిమల అయ్యప్ప దేవాలయంలోని బంగారు విగ్రహాల దుర్వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయి దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కు కొల్లాం విజిలెన్స్ కోర్టు అనుమతిచ్చింది. సంచలనం రేపిన శబరిమల ఆలయంలోని విగ్రహాల బంగారు తాపడం బరువులో వ్యత్యాసం కేసుపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం దర్యాప్తు చేస్తోంది. ఈ సమయంలో మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టేందుకు అనుమతించాలని కోరుతూ ఈడీ తొలుత కేరళ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు సూచన మేరకు కొల్లాం విజిలెన్స్ కోర్టులో పిటిషన్ వేయగా.. కేంద్ర దర్యాప్తు బృందం విజ్ఞప్తిని సిట్ వ్యతిరేకించింది. ఒకేసారి రెండూ కొనసాగడం దర్యాప్తును ప్రభావితం చేస్తాయని అభిప్రాయపడింది. అయినప్పటికీ విజిలెన్స్ కోర్టు మాత్రం ఈడీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సందర్భంగా కేసులో కీలక పత్రాలు, సాక్షుల వాంగ్మూలాలు సహా సంబంధిత దస్త్రాలను కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఆదేశించింది. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు నమోదైన రెండు ఎఫ్ఐఆర్ కాపీలు, ఇప్పటివరకు అరెస్టయిన ఏడుగురికి సంబంధించి సిట్ దాఖలు చేసిన రిమాండ్ రిపోర్టులు సహా ఇతర కీలక దస్త్రాలను ఈడీకి తక్షణమే ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. తద్వారా ఈడీ దీనిపై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయనుందని సమాచారం. ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు నమోదు చేయాలంటే పోలీసు డాక్యుమెంట్లు తప్పనిసరి అని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ వ్యవహారంలో ఈడీ ఇప్పటికే ప్రాథమిక దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.

## స్పీకర్ తీరుపై బీఆర్ఎస్ ఫైర్

**రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి పక్షపాతం తగదు**

**సభాపతి హోదాలో అన్ని పార్టీలను సమానంగా చూడాలి**




హైదరాబాద్, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సర్పంచ్ ఎన్నికలు ముగిశాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ, సీపీఎం పార్టీలకు చెందిన అభ్యర్థులు సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన అభ్యర్థులకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుభాకాంక్షలు చెబుతూ వీడియో రిలీజ్ చేశారు. దీనిపై తాజాగా బీఆర్ఎస్ అభ్యంతరం తెలిపింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పెట్టింది. "స్పీకర్ గడ్డం ప్రసాద్ గారూ ఒక బాధ్యతాయుతమైన స్పీకర్ పదవిలో ఉన్న మీరు, రాష్ట్రంలో ఉన్న పార్టీలను, ప్రజలందరినీ సమానంగా చూడాలి. కానీ రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న మీరు, గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ఒక్క కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన వారికి మాత్రమే శుభాకాంక్షలు చెప్పడం సరైన పద్దతి కాదు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా మీరు చేసిన ఇలాంటి చర్యలు శాసన సభాపతి పదవికి కళంకం. ఇలాంటి పక్షపాత ధోరణితోనే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల మీద కూడా తీర్పులు ఇచ్చారా? అని ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ ట్వీట్ చేసింది.

## హైడ్రా భారీ ఆపరేషన్

**రూ. 1300 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి రక్షణ**

**ఆక్రమణ భూమిని స్వాధీనం చేసుకున్న అధికారులు**

**13 ఎకరాల చుట్టూ కంచె, హెచ్చరిక బోర్డుల ఏర్పాటు**





హైదరాబాద్, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి మండలం నిజాంపేట విలేజ్‌లో 13 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా శుక్రవారం కాపాడింది. ఈ భూమి విలువ దాదాపు రూ. 1300 కోట్ల వరకూ ఉంటుందని అంచనా. సర్వే నంబరు 186, 191తో పాటు 334లలో ప్రభుత్వ భూమి కబ్జా అవుతోందని కాపాడాలని బాచుపల్లి మండల రెవెన్యూ అధికారులను కోరారు. కబ్జాలతో ఇప్పటికే కొంత భూమి ఆక్రమణలకు గురి అయ్యిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేసి కాపాడాలంటూ హైడ్రాను కోరారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులతో కలిసి హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే నంబరు 334లో ఇప్పటికే 4 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాలు జరిగి శాశ్వత నివాసాలు కూడా వచ్చినట్టు నిర్ధారించుకుంది. నివాసాల జోలికి వెళ్లకుండా అక్కడ మిగిలి ఉన్న 13 ఎకరాల ప్రభుత్వ భూమిలో వెలిసిన తాత్కాలిక షెడ్డులను హైడ్రా తొలగించింది. 13 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. అలాగే హైడ్రా బోర్డులు కూడా ఏర్పాటు చేసింది.

## ఎంపీలకు స్పీకర్ తేనీటి విందు

**సరదాగా ముచ్చటించుకున్న సభ్యులు ● హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు మూడువారాల పాటు వాడివేడి చర్చలు, వాకౌట్లు, నిరసనల మధ్య మ-ుగిసాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడటంతో సభలోని వాతావరణాన్ని తేలిక చేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ఉదయం ఎంపీలందరికీ తన నివాసంలో తేనేటి విందు ఇచ్చారు. గత సమావేశాల మాదిరిగా కాకుండా ఈ టీపార్టీకి విపక్ష ఎంపీలు కూడా హాజరయ్యారు. స్నేహపూర్వక వాతావరణంలో సరదా ముచ్చట్లతో సభ్యులంతా సందడిగా గడిపారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ పర్యటనలో ఉండటంతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా స్పీకర్ ఇచ్చిన టీపార్టీలో పాల్గొన్నారు. విపక్షం తరఫున ప్రాతినిధ్యం వహించారు. 20 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో ఓం బిర్లా, మోదీతో పాటు రాజ్‌నాథ్ సింగ్ కూర్చుని ఉండగా ఆయన పక్కన ప్రియాంక ఆసీనులయ్యారు. తన నియోజకవర్గం వయనాడ్ నుంచి తెచ్చుకున్న ఒక మూలికను ఎలర్జీ రాకుండా తీసుకుంటూ ఉంటానని ప్రియాంక వివరించారట. మోదీ ఇటీవల జరిపిన ఇథియోపియా, జోర్డాన్, ఒమన్ పర్యటన గురించి ప్రియాంక అడగగా, బాగా జరిగిందని ఆయన బదులిచ్చారు. సమాజ్‌వాదీ పార్టీ నేత ధర్మేంద్ర యాదవ్, ఎన్‌సీపీ (ఎస్‌పీ) నేత సుప్రియా సులే, సీపీఐ నేత డి.రాజా కూడా సమావేశం లో పాల్గొన్నారు. శీతాకాల సమావేశాలను మరికొద్ది రోజులు పొడిగించి ఉండాల్సిందని ధర్మేంద్ర యాదవ్ అభిప్రాయపడగా, ఆయనకు గొంతు నొప్పి రాకుండా ఇక్కడితో ముగించామని మోదీ సరదాగా బదులిచ్చారు. బాగా ప్రిపేర్ అయి సభకు వచ్చారంటూ ఎన్‌కే రామచంద్రన్ తదితర విపక్ష ఎంపీలను పీఎం అభినందించారు. పాత పార్లమెంటు భవనంలో మాదిరిగానే న్యూ పార్లమెంట్ బిల్డింగ్‌లో ఎంపీల కోసం ఒక సెంట్రల్ హాల్ చేర్చాలని పలువురు ఎంపీలు మోదీని కోరారు. సెంట్రల్ హాలులో ఎంపీలు, రిటైర్‌మెంట్ అయిన ఎంపీలు చర్చించుకునే వారు. దీనిపై మోదీ సరదాగా స్పందించారు. అది రిటైర్‌మెంట్ తర్వాత కదా...ఇంకా మీరు చాలా సేవ చేయాల్సి ఉంది.. అని అనడంతో సమావేశంలో నవ్వులు వెల్లివిరిసాయి. విపక్ష పార్టీ సభ్యులను సభలో మాట్లాడేందుకు అనుమతించడం లేదని ఆరోపిస్తూ గత పర్యాయం స్పీకర్ టీ పార్టీని రాహుల్, ఇతర విపక్ష నేతలు బాయ్‌కాట్ చేశారు. అయితే ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో విపక్షాల విషయంలోనూ స్పీకర్ సముచితంగా వ్యవహరించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అభిప్రాయ పడ్డారని, స్పీకర్ టీపార్టీకి విపక్ష ఎంపీలంతా తప్పనిసరిగా హాజరుకావాలనే నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.

## వ్యవసాయ సహకార పాలకవర్గాల రద్దు

**గడువు ముగియడంతో ప్రభుత్వం ఉత్తర్వులు**

హైదరాబాద్, డిసెంబర్ 19: తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్ల పాలక వర్గాలను రద్దు చేసింది. అలాగే తొమ్మిది జిల్లాల డీసీసీబీలను సైతం తొలగించింది. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ డీసీసీబీల పాలకమండళ్ల కాలపరిమితి ముగియడంతో రద్దు చేసినట్లు తెలిపింది. ఈ మేరకు పీఏసీఎస్‌లకు పర్సన్ ఇన్‌ఛార్జిలను నియమించాలని వ్యవసాయశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ ఇన్‌ఛార్జిలు కొనసాగుతారని పేర్కొంది. ఈ ఏడాది ఆగస్టు 14వ తేదీతో పీఏసీఎస్‌ల పదవీకాలం ముగిసిందని ప్రభుత్వం వివరించింది. వ్యవసాయాభివృద్ధి, రైతు సంక్షేమం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్)ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ సహకార సొసైటీల నిర్వహణకు ఎన్నికల ద్వారా పాలకవర్గాలను నియమిస్తుంది. సొసైటీల సామర్థ్యాలకు అనుగుణంగా చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఉంటారు. ఎన్నికైన పాలకవర్గాలు ప్రభుత్వం ద్వారా వ్యవసాయ, దాని అనుబంధ రంగాల అభివృద్ధికి రైతుల సంక్షేమానికి అమలయ్యే పథకాలను అందిస్తాయి. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఎన్నికల ద్వారా ఈ పాలకవర్గాలను ప్రభుత్వం నియమిస్తుంది. 2020, ఫిబ్రవరిలో కేసీఆర్ ప్రభుత్వం ఈ ఎన్నికలను నిర్వహించింది. ఈ ఎన్నికల ద్వారా పదవులు పొందిన వారి పదవి కాలం ఈ ఏడాది ఫిబ్రవరితో ముగిసింది. వారి పదవి కాలాన్ని ఆరు నెలల పొడిగించింది. తాజాగా పాలకవర్గాలను రద్దు చేసింది.

# చర్మంపై ఆయా భాగాల్లో దురద ఉందా..?

## అయితే ఈ చిట్కాలను పాటించండి..!



మన శరీరంలోని అతి పెద్ద అవయవాలల్లో చర్మం ఒకటి. అంతర్గత అవయవాలతో పాటు బాహ్య శరీరాన్ని కాపాడడంలో చర్మం ముఖ్యపాత్ర పోషిస్తుంది. శరీరంలోని ఇతర అవయవాల గురించి ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటామో అలాగే చర్మ ఆరోగ్యం గురించి కూడా అంతే జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. కానీ మనలో చాలా మంది దురద సమస్యతో బాధపడుతుంటారు. చంకలు, పిరుదులు, తొడల వంటి శరీర భాగాల్లో ఈ సమస్య మరీ ఎక్కువగా ఉంటుంది. దురద వల్ల కలిగే బాధ అంతా కాదు. వ్యాయామం ఎక్కువగా చేయడం, బిగుతైన దుస్తులను ధరించడం, తడిగా ఉన్న దుస్తులను ధరించడం, అధికబరువు వంటి కారణాల వల్ల దురద ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. దురద కారణంగా చర్మం పొడిబారడంతోపాటు చర్మ సౌందర్యం కూడా తగ్గుతుంది. చర్మంపై వచ్చే దురదను మనం కొన్ని ఇంటి చిట్కాలను ఉపయోగించి సహజ సిద్దంగా తగ్గించుకోవచ్చు.

**వంటసోడా, కలబంద..**


ఒక గిన్నెలో 3 టేబుల్ స్పూన్ల వంటసోడాను తీసుకుని అందులో కొద్దిగా నీటిని వేసి మెత్తని పేస్ట్ లాగా చేసుకోవాలి. ఈ పేస్ట్ ను దురద ఉన్న చోట రాసి సున్నితంగా మర్దనా చేయాలి. ఇలా చేయడం వల్ల దురద తగ్గుతుంది. వంటసోడాలో ఉండే ఆల్కలీన్ లక్షణాలు దురదను తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే కలబంద ఆకుల నుండి గుజ్జును తీసి జెల్ లాగా చేసుకోవాలి. దీనిని దురద ఉన్న చోట రాయడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. కలబంద గుజ్జు అందుబాటులో లేనివారు మార్కెట్ లో లభించే కలబంద జెల్ ను కూడా ఉపయోగించుకోవచ్చు. అదేవిధంగా మార్కెట్ లో మనకు అనేక రకాల పెట్రోలియం జెల్లీలు అందుబాటులో ఉన్నాయి. దురదను తగ్గించడంలో ఇవి కూడా మనకు సహాయపడతాయి. స్నానం చేసిన తరువాత దురద ఉన్న చోట పెట్రోలియం జెల్లీని రాసుకోవాలి. ఇలా చేయడం వల్ల కూడా దురద తగ్గుతుంది.

**నెయ్యి, కొబ్బరినూనె..**

దురదను తగ్గించడంలో నెయ్యి కూడా ప్రభావవంతంగా పని చేస్తుంది. దురద ఉన్న చోట చర్మంపై రోజుకు రెండు సార్లు నెయ్యిని రాయాలి. ఇలా చేయడం వల్ల దురదతో పాటు మంట, ఎరుపుదనం కూడా తగ్గుతాయి. అలాగే దురదను తగ్గించడంలో కొబ్బరి నూనె ప్రభావవంతంగా పని చేస్తుంది. కొబ్బరి నూనెను రాయడం వల్ల దురద తగ్గడంతోపాటు చర్మం సున్నితంగా తయారవుతుంది.

**కలేండాలా క్రీమ్..**

ఈ క్రీమ్ ను బంతిపువ్వుల నుండి తయారు చేస్తారు. దీనిలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబయల్ లక్షణాలు అధికంగా ఉంటాయి. దురద ఉన్న చోట చర్మంపై ఈ క్రీమ్ ను రాసుకోవడం వల్ల దురద నుండి చక్కని ఉపశమనం కలుగుతుంది.



# రోజూ ఉదయం పూట 10 నిమిషాల పాటు యోగా చేస్తే అద్భుతమైన లాభాలు

శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి, ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలను తగ్గించుకోవడానికి మనం అనేక రకాల వ్యాయామాలు చేస్తూ ఉంటాము. ఇలాంటి వ్యాయామాలల్లో యోగా కూడా ఒకటి. యోగాను ఎవరైనా కూడా చాలా సులభంగా చేయవచ్చు. చిన్న వయసు నుండే పిల్లలకు యోగా చేయడం నేర్పించడం వల్ల వారి ఆరోగ్యంతో పాటు ఏకాగ్రత కూడా పెరుగుతుంది. రోజూ యోగా చేయడం వల్ల మనకు ఎంతో మేలు కలుగుతుంది. ఈ విషయాలను యోగా నిపుణులు తెలియజేస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం 10 నిమిషాల పాటు యోగా చేయడం వల్ల మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

**రీసెట్ బటన్‌లాగా..**

ఉదయం చేసే ఈ యోగా మనకు ఒక రీసెట్ బటన్ లాగా పనిచేస్తుంది. రోజంతా మనస్సును ప్రశాంతంగా ఉంచుతుంది. పది నిమిషాల పాటు యోగా, శ్వాస వ్యాయామాలు చేయడం వల్ల శరీరం స్థిరంగా ఉంటుంది. మనసు తేలికగా ఉంటుంది. సరళమైన శ్వాస వ్యాయామాలు చేయడం వల్ల ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలో ఆక్సిజన్ స్థాయిలు మెరుగుపడతాయి. దీంతో శరీర శక్తి స్థాయిలు పెరుగుతాయి. అలాగే రాత్రంతా నిద్రపోవడం వల్ల కండరాలు బిగుతుగా తయారవుతాయి. శరీరం నొప్పులుగా అనిపిస్తుంది. అలాంటి వారు ప్రతిరోజూ యోగా చేయడం వల్ల శరీర నొప్పులు తగ్గుతాయి. రోజూ యోగా చేయడం, సులభమైన ఆసనాలు వేయడం వల్ల మానసికంగా ఉత్సాహంగా తయారవుతారు. సులభంగా నిర్ణయాలు తీసుకోగలుగుతారు. మెదడు పదునుగా తయారవుతుంది.

**ఒత్తిడి హార్మోన్లు..**

అంతేకాకుండా ఉదయం పూట ఒత్తిడి హార్మోన్ అయిన కార్టిసాల్ శరీరంలో ఎక్కువగా ఉంటుంది. రోజూ ఉదయం యోగా చేయడం వల్ల ఈ హార్మోన్ స్థాయిలు అదుపులో ఉంటాయి. శరీరం, మనసు ప్రశాంతంగా ఉంటాయి. రోజూ యోగా చేయడం, శరీరాన్ని వంచడం వంటి కొన్ని ఆసనాలు వేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రోజంతా అసౌకర్యం లేకుండా ఉంటుంది.

**వెన్నెముక ఆరోగ్యానికి..**

ఉదయం పూట యోగా చేయడం వల్ల వెన్నెముక ఆరోగ్యం మెరుగుపడుతుంది. కూర్చోవడం, నడవడం వంటివి మరింత సహజంగా అనిపిస్తాయి. అలాగే ప్లాంట్ లేదా బోట్ వంటి భంగిమలు చేయడం వల్ల నడుము కింద భాగం ఆరోగ్యం మెరుగుపడుతుంది. రోజూ యోగా చేయడం వల్ల భాగోద్వేగాలు అదుపులో ఉంటాయి. 10 నిమిషాల పాటు యోగా చేయడం వల్ల త్వరగా స్పందించే గుణం తగ్గుతుంది. దీంతో కోపం, ఆందోళన వంటివి తగ్గి ప్రశాంతంగా ఆలోచించే గుణం పెరుగుతుంది. ఈ విధంగా యోగా మన శరీర ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని యోగా నిపుణులు చెబుతున్నారు.

# కేవలం గోధుమలనే కాదు..

## ఈ ధాన్యాలతోనూ రొట్టెలను చేసి తింటే మంచిది..!



మనం ఆహారంలో భాగంగా తీసుకునే వాటిలో చపాతీలు కూడా ఒకటి. వీటిని మనం గోధుమపిండితో తయారు చేస్తూ ఉంటాం. అధిక బరువుతో బాధపడే వారు, షుగర్ వ్యాధితో బాధపడే వారు వీటిని ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. గోధుమలతో చేసే చపాతీలు రుచిగా ఉన్నప్పటికీ వీటిని తీసుకోవడం వల్ల అంత వేగంగా బరువు తగ్గకపోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. గోధుమలకు బదులుగా ఇప్పుడు చెప్పే ధాన్యాలతో రొట్టెలను చేసుకుని తినడం వల్ల మనం మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని సూచిస్తున్నారు. గోధుమలకు బదులుగా తీసుకోదగిన ఇతర ధాన్యాల గురించి వారు వివరిస్తున్నారు.

**జొన్నలు, సజ్జలు..**

గోధుమలకు బదులుగా జొన్నలతో చేసిన రొట్టెలను తినడం వల్ల వేగంగా బరువు తగ్గవచ్చు. జొన్నలలో గ్లూటెన్ ఉండదు. అంతేకాకుండా ఫైబర్, ఐరన్ వంటి పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వీటితో రొట్టెలను చేసి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. పొట్ట నిండిన భావన కలుగుతుంది. ఎక్కువగా ఆకలి అవకుండా ఉంటుంది. జొన్నలను రోజువారి ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది. అలాగే ఫైబర్, ప్రోటీన్ ఎక్కువగా ఉండే సజ్జలను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. సజ్జలతో రొట్టెలను చేసి తీసుకోవడం వల్ల ఆకలి త్వరగా తీరుతుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి.

**రాగులు, రాజ్ గిర గింజలు..**

క్యాల్షియం ఎక్కువగా ఉండే రాగులను కూడా మనం గోధుమలకు ప్రత్యమ్నాయంగా తీసుకోవచ్చు. రాగులను తీసుకోవడం వల్ల ఆకలి నియంత్రణంలో ఉంటుంది. బరువు సులభంగా తగ్గవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అంతేకాకుండా రాజ్ గిర ధాన్యాన్ని తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిని అమరాంత్, తోటకూర గింజలు అని కూడా అంటారు. వీటిలో ఉండే ప్రోటీన్, అమైనో ఆమ్లాలు కండరాల ఆరోగ్యానికి తోడ్పడతాయి. ఈ ధాన్యంతో రోటీలు చేసి తీసుకోవడం వల్ల సులభంగా జీర్ణం అవడంతోపాటు శరీరంలో అదనంగా పేరుకుపోయిన కొవ్వు కూడా త్వరగా కరుగుతుంది. అదేవిధంగా గోధుమలకు బదులుగా బార్లీతో కూడా రొట్టెలను తయారు చేసి తీసుకోవచ్చు. బార్లీతో చేసిన రొట్టెలను తీసుకోవడం వల్ల పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. షుగర్ వ్యాధి అదుపులో ఉంటుంది. నడుము చుట్టూ ఉండే కొవ్వు త్వరగా కరుగుతుంది.

**కినోవా..**

ఇక కినోవా ధాన్యాన్ని తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ప్రోటీన్లు ఎక్కువగా కార్బోహైడ్రేట్ లు తక్కువగా ఉంటాయి. ఈ ధాన్యాన్ని తీసుకోవడం వల్ల సులభంగా బరువు తగ్గవచ్చు. వేగంగా బరువును తగ్గించే కుట్టు ధాన్యాన్ని కూడా గోధుమలకు బదులుగా తీసుకోవచ్చు. ఇవి గ్లూటెన్ రహిత ధాన్యం. వీటిని తీసుకోవడం వల్ల జీవక్రియ స్థాయిలు పెరుగుతాయి. దీంతో సులభంగా బరువు తగ్గవచ్చు. చివరగా మొక్కజొన్నలతో చేసిన రొట్టెలను కూడా గోధుమలకు ప్రత్యమ్నాయంగా తీసుకోవచ్చు. వీటిని తీసుకోవడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇలా తరచూ గోధుమలనే కాకుండా వాటికి బదులుగా పైన చెప్పిన తెలిపిన ధాన్యాలను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల బరువు తగ్గడంతోపాటు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలుగుతుంది.

# కళ్ళ కింద నల్లటి వలయాలను ఇలా వదిలించుకోండి

కళ్ళ కింద నల్లటి వలయాలు కొన్నిసార్లు నిరంతర సమస్య కావచ్చు. తరచుగా నిద్ర లేకపోవడం వల్ల సంభవిస్తాయి. ఈ నల్లటి వలయాలు మిమ్మల్ని అలసిపోయినట్లు లేదా మీ వయస్సు కంటే పెద్దవారిగా కనిపించేలా చేస్తాయి. అయితే, ఇంటి నివారణాల సహాయంతో ఈ నల్లటి వలయాలను తగ్గించుకోవచ్చు. అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం..

**నల్లటి వలయాలకు ప్రధాన కారణాలు**

నిద్ర లేకపోవడం
జ్వరంతో సహా అలెర్జీలు
హైపర్పిగ్మెంటేషన్ (శరీరం ఎక్కువ మెలనిన్ ఉత్పత్తి చేసినప్పుడు)
కళ్ళ చుట్టూ కొవ్వు కణజాలం తగ్గడం, సన్నబడటం
ఎక్కువసేపు ఎండలో ఉండటం
ధూమపానం
థైరాయిడ్ సమస్యలు
తగినంత నీరు తాగకపోవడం

**విశ్రాంతి తీసుకోండి:**

ఆహారంలో మార్పులతో పాటు, మీరు ప్రతిరోజూ కనీసం మూడు లీటర్ల నీరు తాగడం అలవాటు చేసుకోవాలి. అదేవిధంగా, రాత్రి 7 గంటలలోపు రాత్రి భోజనం ముగించడానికి ప్రయత్నించండి. వీటన్నిటితో పాటు, మీరు ఎనిమిది గంటల విశ్రాంతి తీసుకునేలా చూసుకోండి.



**ఏం తీసుకోవాలి?**

చాలా మంది పని ఒత్తిడిని ఎదుర్కొంటారు. సరైన పోషకాహారాన్ని నిర్లక్ష్యం చేస్తారు. ఇది కళ్ళ కింద నల్లటి వలయాలకు దారితీస్తుంది. ఈ పరిస్థితి ఉన్నవారు విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాన్ని తినాలి. ఎందుకంటే విటమిన్ సి కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తుంది. నల్లటి మచ్చలు ఏర్పడకుండా నిరోధిస్తుంది. అందువల్ల, మీ రోజువారీ ఆహారంలో నిమ్మ, ఆమ్లా, క్యాప్సికమ్, కివి, బెర్రీలు, జామ ఉండేలా చూసుకోవాలి. అలాగే, ఆకుకూరలతోపాటు విటమిన్ ఇ ఉన్న బాదం, అవకాడో, చిక్‌పీస్, వేరుశెనగ, దుంపలు వంటివి తీసుకోండి.




# యువరాజ్ సింగ్, ఉతప్ప ఆస్తులు ఈడీ అటాచ్

## బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో కీలక పరిణామం

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో కీలక పరిణామం జరిగింది. భారత మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసింది. ఇందులో యువరాజ్ సింగ్ రూ. 2.5 కోట్లు, ఉతప్ప రూ. 8.26 లక్షల విలువైన ఆస్తులు ఉన్నాయి. ఈ ఇద్దరు ఆటగాళ్లతోపాటు ప్రముఖ సినీ సెలబ్రిటీల ఆస్తులను సైతం ఈడీ అటాచ్ చేసింది. మొత్తం రూ. 7.93 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈ లిస్ట్?లో యువీ, ఉ తప్పతోపాటు సినీ నటులు ఊర్వశీ రౌతెలా, సోనూ సూద్, మిమి చక్రహోర్తి, అంకుశ్ హజారా, నేహా శెట్టి ఉన్నారు. వీళ్లంతా గతంలో 1xBet అనే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్ కేసు వ్యవహారంలో ఇప్పటికే వీళ్లకు నోటీసులు ఇచ్చిన దర్యాప్తు సంస్థ విచారించింది. అలాగే అనేక మందిని ఈ యాప్ లూటీ చేసినట్లు దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. ఇదే కేసులో ఇప్పటికే మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులను కూడా ఈడీ అటాచ్ చేసింది. మొత్తం రూ. 11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈ సెలబ్రిటీలు అందరూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ 1x తో ఎండార్స్‌మెంట్ అగ్రిమెంట్లు చేసుకున్నారని, సోషల్ మీడియాలో యాప్‌ను ప్రమోషన్ చేశారని దర్యాప్తులో స్పష్టమైంది.కాగా, 2011 వన్డే వరల్డ్‌కప్‌లో టీమ్‌ఇండియా ఛాంపియన్‌గా నిలవడంలో యువరాజ్ సింగ్ కీలక పాత్ర పోషించారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన యువీ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచాడు. ఇక 2019లో యువీ అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ఇచ్చేశాడు.



# అడిలైడ్ గడ్డపై ట్రావిస్ హెడ్ విశ్వరూపం

ఓవల్ మైదానాన్ని తన సొంత ఇల్లుగా మార్చుకున్న ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ మరోసారి వీరవిహారం చేశాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ మూడో టెస్టులో హెడ్ అదిరిపోయే సెంచరీతో చెలరేగిపోయాడు. రెండో ఇన్నింగ్స్‌లో బాధ్యతాయుతంగా ఆడుతూనే, ఇంగ్లాండ్ బౌలర్లపై ఎదురుదాడి చేసి తన టెస్ట్ కెరీర్‌లో 11వ సెంచరీని నమోదు చేశాడు. ఈ సెంచరీతో అతను ఆస్ట్రేలియా దిగ్గజం సర్ డాన్ బ్రాడ్‌మాన్ వంటి దిగ్గజాల సరసన నిలిచి చరిత్ర సృష్టించాడు.ట్రావిస్ హెడ్ కేవలం 146 బంతుల్లోనే తన సెంచరీ మార్కును అందుకున్నాడు. ఇందులో 8 ఫోర్లు, 2 సిక్సర్లు ఉండటం విశేషం. ఈ యాషెస్ సిరీస్‌లో ఇది అతనికి రెండో సెంచరీ. అంతకుముందు జరిగిన మొదటి టెస్టులో కూడా హెడ్ సెంచరీతో మెరిశాడు. అడిలైడ్ గడ్డపై హెడ్ బ్యాటింగ్ చేస్తుంటే ఒక లీడర్ లాగా కనిపిస్తున్నాడని, ఇంగ్లాండ్ బౌలర్లకు ఏం చేయాలో పాలుపోవడం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అతని బ్యాటింగ్ పవర్ చూస్తుంటే ఇంగ్లాండ్‌కు ఈ టెస్టులో ఓటమి దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. అయితే ఈ సెంచరీ వెనుక ఒక చిన్న డ్రామా కూడా నడిచింది. హెడ్ 99 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఇంగ్లాండ్ ఆటగాడు హ్యారీ బ్రూక్ స్లిప్‌లో ఒక ఈజీ క్యాచ్‌ను వదిలేశాడు. జోఫ్రా ఆర్చర్ వేసిన అదుతేమైన బంతికి హెడ్ దొరికిపోయినా, క్యాచ్ డ్రాప్ అవ్వడంతో బతికిపోయాడు. ఆ తర్వాతి బంతికే సింగిల్ తీసి తన సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఒక్క క్యాచ్ డ్రాప్ ఇంగ్లాండ్ జట్టు కొంపముంచింది. ఆ లైఫ్ ఇచ్చిన తర్వాత హెడ్ మరింత ఆత్మవిశ్వాసంతో ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ సెంచరీతో ట్రావిస్ హెడ్ ఒక అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అడిలైడ్ మైదానంలో ఇది అతనికి వరుసగా నాలుగో టెస్ట్ సెంచరీ. గతంలో ఇలా ఒకే మైదానంలో వం- ˆసగా నాలుగు సెంచరీలు చేసిన రికార్డు డాన్ బ్రాడ్‌మాన్, మైకేల్ క్లార్క్, స్టీవ్ స్మిత్ వంటి దిగ్గజాల పేరిట మాత్రమే ఉండేది. ఇప్పుడు 2022 నుంచి 2025 మధ్య కాలంలో అడిలైడ్‌లో ఆడిన ప్రతి టెస్టులోనూ సెంచరీ బాది హెడ్ వారి క్లబ్‌లో చేరిపోయాడు. అడిలైడ్ అంటే హెడ్ అడ్డా అని ఈ రికార్డుతో మరోసారి నిరూపితమైంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ట్రావిస్ హెడ్ 196 బంతుల్లో 142 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా భారీ ఆధిక్యంలో ఉంది. నాలుగో రోజు ఉదయం హెడ్ తన వ్యక్తిగత స్కోరును డబుల్ సెంచరీగా మారుస్తాడా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఫామ్ గనుక ఇలాగే కొనసాగితే యాషెస్ సిరీస్‌ను ఆస్ట్రేలియా క్లీన్ స్వీప్ చేయడం పెద్ద కష్టమేమీ కాదు.

## ఐదో టీ20లో టీమిండియా విన్...

# సిరీస్ కైవసం

- ఆఖరి టీ20లో దక్షిణాఫ్రికాపై భారత్ ఘన విజయం
- అదరగొట్టిన తిలక్ వర్మ, హార్దిక్
- నాలుగు వికెట్లతో సత్తా చాటిన వరుణ్ చక్రవర్తి
- 3-1 తేడాతో టీ20 సిరీస్‌ను కైవసం చేసుకున్న టీమిండియా




దక్షిణాఫ్రికాతో జరిగిన ఐదు టీ20ల సిరీస్‌ను టీమిండియా ఘనంగా ముగించింది. నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరిగిన ఆఖరి మ్యాచ్‌లో 30 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో సిరీస్‌ను 3-1 తేడాతో కైవసం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్దేశించిన 232 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 201 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి నాలుగు వికెట్లతో సత్తా చాటగా, జస్ప్రీత్ బుమ్రా రెండు వికెట్లు పడగొట్టాడు.

### డికాక్ పోరాడినా...!

భారత్ నిర్దేశించిన 232 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికాకు ఓపెనర్లు క్వింటన్ డికాక్, రీజా హెండ్రిక్స్ శుభారంభం అందించారు. ముఖ్యంగా డికాక్ దూకుడుగా ఆడి భారత బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 35 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 65 పరుగులు చేసి జట్టుకు గెలుపుపై ఆశలు రేపాడు. అయితే, పవర్ ప్లే ముగిశాక వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో హెండ్రిక్స్ (13) ఔటయ్యాడు. కాసేపటికే ప్రమాదకరంగా మారుతున్న డికాక్‌ను బుమ్రా పెవిలియన్ పంపడంతో దక్షిణాఫ్రికా కష్టాల్లో పడింది.



ఆ తర్వాత వచ్చిన డివాల్డ్ బ్రెవిస్ (31) కాసేపు మెరుపులు మెరిపించినా, కీలక సమయంలో హార్దిక్ పాండ్యా అతడిని ఔట్ చేశాడు. మిడిల్ ఓవర్లలో వరుణ్ చక్రవర్తి తన స్పిన్ మాయాజాలంతో సఫారీ బ్యాటింగ్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. కెప్టెన్ మార్‌క్రమ్ (6), డొనోవాన్ ఫెరీరా (0)లను వరుస బంతుల్లో ఔట్ చేసి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పాడు. డేవిడ్ మిల్లర్ (18), జార్జ్ లిండే (16) ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. చివరికి దక్షిణాఫ్రికా 201 పరుగులకే పరిమితమై ఓటమిపాలైంది.

### భారత్ బ్యాటింగ్ విధ్వంసం

అంతకుముందు, టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఓపెనర్లు అభిషేక్ శర్మ (21 బంతుల్లో 34), సంజూ శాంసన్ (22 బంతుల్లో 37) అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. పవర్‌ప్లేలో దూకుడుగా ఆడి స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. ఈ దశలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (5) నిరాశపరిచాడు.

అయితే, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా ఆకాశమే హద్దుగా చెలరేగారు. దక్షిణాఫ్రికా బౌలర్లను లక్ష్యంగా చేసుకుని బౌ ండరీలు, సిక్సర్లతో హోరెత్తించారు. తిలక్ వర్మ 42 బంతుల్లో 10 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 73 పరుగులు చేసి ఇన్నింగ్స్‌కు వెన్నెముకగా నిలిచాడు. మరోవైపు హార్దిక్ పాండ్యా కేవలం 25 బంతుల్లో 5 ఫోర్లు, 5 భారీ సిక్సర్లతో 63 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు 105 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. ఆఖర్లో శివమ్ దూబే (10 నాటౌట్) మెరవడంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 231 పరుగుల భారీ స్కోరు సాధించింది.

# ఇషాన్ కిషన్ సిక్సర్లతో వీర విహారం!

సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025 సీజన్‌లో జారండ్ ఛాంపియన్‌గా నిలిచింది. హర్యానాతో గురువారం జరిగిన ఫైనల్లో ఇషాన్ కిషన్ సారథ్యంలోని జారండ్.. 69 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇషాన్ కిషన్(49 బంతుల్లో 6 ఫోర్లు, 10 సిక్స్‌లతో 101) విధ్వంసకర శతకంతో జారండ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. జారండ్‌కు ఇదే తొలి సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ టైటిల్.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన జారండ్ నిరీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 262 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్ భారీ శతకానికి తోడుగా కుమార్ కుశాగ్ర(38 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్స్‌లతో 81) హాఫ్ సెంచరీతో రాణించాడు. హర్యానా బౌలర్లలో అన్షుల్ కంబోజ్, సుమిత్ కుమార్, సుమంత్ జాఖర్ తలో వికెట్ తీసారు. అనంతరం హర్యానా 18.3 ఓవర్లలో 193 పరుగులకు ఆలౌటైంది. యశ్వర్ధన్ దలాల్(22 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్‌లతో 53) హాఫ్ సెంచరీతో రాణించగా.. నిశాంత్ సింధు(31), సమంత్ జఖర్(38) రాణించినా ఫలితం లేకపోయింది. జార?ండ్ బౌలర్లలో సుశాంత్ మిశ్రా, బాల్ క ృష మూడేసి వికెట్లు తీయగా.. వికాస్ సింగ్, అంకుల్ రాయల్ రెండేసి వికెట్లు పడగొట్టారు.ఈ మ్యాచ్‌కు ఇషాన్ కిషన్ ఇన్నింగ్స్ హైలైట్‌గా నిలిచింది.



సెంచరీ అనంతరం తగ్గేదేలే అంటూ అతను చేసుకున్న సంబరాలు నెటిజన్లను ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాటేరమ్మ చిన్నకొడుకు చెలరేగడాని, కావ్య పాపను పట్టలేమని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. సరిగ్గా టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి ముందే ఇషాన్ కిషన్ సెంచరీతో చెలరేగడం చర్చనీయాంశమైంది. భారత టీ20 జట్టులో శుభ్‌మన్ గిల్ తడబడుతుండటంతో ఇషాన్ కిషన్‌కు సెలెక్టర్లు అవకాశం ఇస్తారా? అనే చర్చ తెరపైకి వచ్చింది. వన్డేల్లో డబుల్ సెంచరీ బాదిన అత్యంత పిన్నవయస్కుడిగా నిలిచిన ఇషాన్ కిషన్.. ఆ తర్వాత పేలవ ఫామ్‌తో భారత జట్టుకు దూరమయ్యాడు. ఐపీఎల్ ప్రదర్శనతో 22 ఏళ్ల వయసులోనే భారత జట్టులో చోటు దక్కించుకొని మూడు ఫార్మాట్‌లు ఆడిన ఇషాన్ కిషన్.. ఆ ఫామ్‌ను కొనసాగించలేకపోయాడు.మానసిక స్థితి సరిగా లేదని జట్టు నుంచి తప్పుకోవడం అతని కెరీర్‌పై ప్రభావం చూపించింది. ఆ తర్వాత దేశవాళీ క్రికెట్ ఆడాలనే బీసీసీఐ ఆదేశాలను బేఖాతరు చేయడంతో సెంట్రల్ కాంట్రాక్ట్‌ను కోల్పోయాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లోనూ తీవ్రంగా నిరాశపర్చాడు. సెంచరీతో మొదలుపెట్టిన ఇషాన్.. ఆ జోరును కొనసాగించలేక పోయాడు.దేశవాళీ క్రికెట్‌లో తిరిగి ఫామ్ అందుకున్న ఇషాన్.. రంజీ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శన చేశాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 2 సెంచరీలు, 2 హాఫ్ సెంచరీల సాయంతో 517 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ ప్రదర్శనను సెలెక్టర్లు పరిగణలోకి తీసుకుంటే అతను న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌కు ఎంపికయ్యే అవకాశాలు ఉన్నాయి.




# ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత్

## తుదిపోరులో తలపడనున్న భారత్, పాకిస్థాన్

అండర్ 19 ఆసియా కప్ 2025 వన్డే టోర్నీలో భారత్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. శ్రీలంకతో శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో సమష్టిగా రాణించిన భారత్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌ను 20 ఓవర్లకు కుదించగా. భారత కుర్రాళ్లు ఆరోన్ జార్జ్(49 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 58 నాటౌట్), విహాన్ మల్హోత్రా(45 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీలతో భారత విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిరీ?త 20 ఓవర్లలో 8 వికెట్లకు 138 పరుగులు చేసింది. కెప్టెన్ విమత్ దిన్సారా(29 బంతుల్లో 4 ఫోర్లతో 32), చమికా హీనాటిగలా(38 బంతుల్లో 3 ఫోర్లతో 42) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో హెనిల్ పటేల్, కాన్షిక్ చౌహాన్ రెండేసి వికెట్లు తీయగా.. కిషన్ సింగ్, దీపేష్ దేవంద్రన్, ఖిలాన్ పటేల్ తలో వికెట్ తీసారు. అనంతరం భారత అండర్ 19 టీమ్ 18 ఓవర్లలో 2 వికెట్లకు 139 పరుగులు చేసి మరో 12 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని కైవసం చేసుకుంది. కెప్టెన్ ఆయుష్ మాత్రే(7)తో పాటు వైభవ్ సూర్యవంశీ(9) విఫలమైనా.. ఆరోన్ జార్జ్(49 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 58 నాటౌట్), విహాన్ మల్హోత్రా(45 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీలతో రాణించారు.శ్రీలంక బౌలర్లలో రసిత్ నిమ్సారా (2/31) ఒక్కడే రెండు వికెట్లు తీసాడు. ఐపీఎల్ 2026 మినీ వేలంలో విహాన్ మల్హోత్రాను ఆర్‌సీబీ రూ. 30 లక్షలకు కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. మరో సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌పై పాకిస్థాన్ అండర్ 19 టీమ్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 27 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 121 పరుగులకు ఆలౌటైంది. అనంతరం పాకిస్థాన్ 16.3 ఓవర్లలోనే 2 వికెట్లకు 122 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. ఆదివారం జరిగే ఫైనల్లో భారత్, పాకిస్థాన్ తలపడనున్నాయి.



# సనాతన ధర్మం కాపాడుకోవడం అందరి బాధ్యత

## కాశీ విశ్వేరుడిని దర్శించుకున్న బాలయ్య, బోయపాటి

వారణాసిలోని కాశీ విశ్వనాథ స్వామిని అఖండ-2 బృందం దర్శించుకుంది. నటుడు నందమూరి బాలకృష్ణ దర్శకుడు బోయపాటి కలసి కాశీని సందర్శించారు. అఖండ 2' చిత్రానికి వస్తున్న అపూర్వ స్పందన నేపథ్యంలో చిత్రయూనిట్‌తో కలిసి బాలయ్య ఆధ్యాత్మిక నగరమైన కాశీకి వెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. నేటి తరం సనాతన ధర్మం గొప్పతనాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. 'అఖండ 2' సినిమాలో తాను సనాతన సైనికుడిగా నటించానని, ఆ పాత్ర తనకు ఎంతో ఆత్మసంతృప్తిని ఇచ్చిందని బాలకృష్ణ వెల్లడించారు. ఈ సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అనూహ్యమైన స్పందన వస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను నిర్మాతలు, దర్శకుడు కలిసి కలసి సినిమా గురించి వివరించారని బాలయ్య పేర్కొన్నారు. సినిమా సందేశం, సనాతన ధర్మంపై ఉన్న అంశాలు ఆయనను ఆకట్టుకున్నాయని చెప్పారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన 'అఖండ 2' భారీ అంచనాల మధ్య డిసెంబర్ 12న థియేటర్లలోకి వచ్చింది. విడుదలైన తొలి రోజునుంచే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. బాలకృష్ణ అఘోరగా కనిపించిన లుక్, పవర్‌ఫుల్ డైలాగ్స్, మాస్ ఎలివేషన్లు అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఫస్ట్ వీక్‌లోనే గట్టి వసూళ్లు సాధించిన ఈ చిత్రం, ఇప్పుడు కలెక్షన్ల సునామీ సృష్టిస్తూ విజయవంతంగా రన్ అవుతోంది. ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట కలిసి నిర్మించారు. ఎస్.ఎస్. థమన్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. సంయుక్త మీనన్, హర్షాలీ మల్హోత్ర కీలక పాత్రల్లో నటించి కథకు మరింత బలం చేకూర్చారు. 'అఖండ 2' విజయం నేపథ్యంలో కాశీలో స్వామివారి దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని, ఈ సినిమా తన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని బాలకృష్ణ తెలిపారు. ఇది కేవలం తెలుగు సినిమా కాదని, భారతీయులందరి చిత్రమని పేర్కొన్నారు. మంచి సినిమా కోసం చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు. చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇప్పటికే హైదరాబాద్‌లో సక్సెస్ ఈవెంట్ నిర్వహించిన టీమ్ ఇప్పుడు ఉత్తరాదిలో సినిమాని ప్రమోట్ చేస్తోంది.



# నిధి అగర్వాల్ పట్ల అనుచిత ప్రవర్తన

## దర్యాప్తు చేపట్టిన పోలీసులు

నిధి అగర్వాల్ గత కొన్ని రోజులుగా టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన పేరు. ఇటీవల హైదరాబాద్‌లోని లూలు మాల్‌లో 'రాజాసాబ్' సినిమా సాంగ్ ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆమెకు ఎదురైన చేదు అనుభవం ఇప్పుడు పెద్ద చర్చకు దారి తీసింది. ప్రమోషన్ ఈవెంట్‌కు భారీగా తరలివచ్చిన అభిమానులు నిధి దగ్గరకు చేరుకునేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి అదుపు తప్పింది. కొందరు హద్దులు దాటి ప్రవర్తించడంతో నిధి తీవ్ర అసౌకర్యానికి గురైనట్లు సమాచారం. ఈ ఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మహిళల భద్రతపై మరోసారి ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. పరిస్థితి తీవ్రతను గమనించిన బాడీగార్డులు వెంటనే రంగంలోకి దిగడంతో నిధిని అక్కడి నుంచి సురక్షితంగా బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో నిధి అగర్వాల్‌కు సంబంధించిన పాత వీడియోలు, ఇంటర్వ్యూల్లో చేసిన వ్యాఖ్యలు నెట్టింట మళ్లీ వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఆమె గతంలో కాస్టింగ్ కౌచ్ అంశంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.ఓ ఇంటర్వ్యూలో నిధి మాట్లాడుతూ, సినిమా పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ అనేది 'రాక్షసి లాంటిదని' పేర్కొన్నప్పటికీ, అది తనకు వ్యక్తిగతంగా ఎదురుకాలేదని చెప్పింది. అలాంటి పరిస్థితి వస్తే చాలా బాధగా అనిపిస్తుందని ఆమె స్పష్టం చేసింది. ఇప్పుడు లూలు మాల్ ఘటన తర్వాత ఆమె అప్పటి వ్యాఖ్యలు మరోసారి వెలుగులోకి రావడంతో, అభిమానులు మరియు నెటిజన్లు నిధికి మద్దతుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం నిధి అగర్వాల్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న భారీ చిత్రం 'రాజాసాబ్'లో కథానాయికగా నటిస్తోంది.

# బాహుబలి లాంటి సినిమా కావాలట

రకుల్ ప్రీత్ సింగ్.. ఈ పేరు మొన్నటి వరకు టాలీవుడ్ లో బాగా ట్రెండ్ అయ్యింది. స్టార్ హీరోలందరితో ఆడిపాడి, వరుస హిట్లతో దూసుకుపోయింది. కానీ ఈ మధ్య కాలంలో మన తెలుగు స్క్రీన్ మీద రకుల్ కనిపించడం చాలా అరుదుగా మారింది. బాలీవుడ్ లో బిజీగా ఉన్నా, ఇక్కడ మాత్రం ఆమె ఫ్యాన్స్ కు ఒక వెలితిగానే ఉంది. సరైన సక్సెస్ లేక, గట్టి ఆఫర్స్ రాక రకుల్ కెరీర్ గ్రాఫ్ ఇక్కడ కొంచెం డల్ అయ్యిందనే చెప్పాలి. రీసెంట్ గా ఒక ఈవెంట్ లో పాల్గొన్న రకుల్ కు ఒక ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. మీ డ్రీమ్ రోల్ ఏంటి అని అడిగితే, ఆమె టక్కున చెప్పిన సమాధానం ఇప్పుడు వైరల్ అవుతోంది. తనకు తెలుగులో "బాహుబలి" లాంటి భారీ సినిమా పడాలని, అలాంటి ఎపిక్ సినిమాలో నటించడమే తన డ్రీమ్ రోల్ అని మనసులో మాట బయటపెట్టింది. ఆ మాట చెప్పేటప్పుడు ఆమె కళ్ళలో ఆ ఆశ స్పష్టంగా కనిపించింది.

బాహుబలి సినిమా ఇండియన్ సినిమా స్థాయిని పెంచడమే కాదు, అందులో నటించిన వారికి లైఫ్ టైమ్ గుర్తింపు తెచ్చిపెట్టింది. అనుష్క, తమన్నా లాంటి హీరోయిన్స్ కు ఆ సినిమా ఒక బెంచ్ మార్క్ గా నిలిచిపోయింది. రకుల్ కూడా సరిగ్గా అలాంటి ఛాన్స్ కోసమే ఎదురుచూస్తోంది. రొటీన్ గ్లామర్ పాత్రలు, లవ్ స్టోరీలు కాకుండా, తనలోని నటిని పూర్తిగా బయటకు తీసే, చారిత్రాత్మక నేపథ్యం ఉన్న సినిమా చేయాలని ఆమె బలంగా కోరుకుంటోంది. ప్రస్తుతం రకుల్ లైనప్ చూస్తే ఎక్కువగా హిందీ సినిమాలే కనిపిస్తున్నాయి. ఇప్పటికే 'దే దే ప్యార్ దే 2', 'మేరే హస్బెండ్ కీ బీవీ' వంటి బాలీవుడ్ ప్రాజెక్ట్స్ లో నటించింది. సౌత్ లో శంకర్ దర్శకత్వంలో కమల్ హాసన్ తో 'భారతీయుడు 2' లో దిశా అనే పాత్రలో కనిపించినా, అది ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. ఇప్పుడు ఆమె ఆశలన్నీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ లో ఉన్న 'భారతీయుడు 3' పైనే ఉన్నాయి. కానీ అ సినిమా ఎప్పుడు వస్తుందో సరైన క్లారిటీ లేదు.



# ఓ మంచి సినిమా ప్రయత్నంలో ఉన్నాం

## డెకాయిట్‌పై అడవి వేష్ కామెంట్

ఆలస్యమైనా ప్రేక్షకులకు మంచి సినిమా అందించాలన్నదే నా తపన. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందుతున్న 'డెకాయిట్' విషయంలో మేమంతా గర్వపడుతున్నాం అని అడివి శేష్ అన్నారు. ఆయన కథానాయకుడిగా... షానియల్ డియో దర్శకత్వంలో రూపొందుతున్న సినిమానే 'డెకాయిట్'. మృణాల్ ఠాకూర్ కథానాయిక. అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషించారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. సునీల్ నారంగ్ సహ నిర్మాత. ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. గురువారం హైదరాబాద్‌లో టీజర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కథానాయకుడు అడివి శేష్ మాట్లాడుతూ ఎక్కడికి పోయాడు? ఏం చేస్తున్నాడు? అంటూ నా గురించి ఎక్స్‌లో చర్చ జరుగుతోంది. నేను ఎక్కడికీ పోలేదు. ఈ సినిమానే చేస్తున్నా. ఇలా చాలా పెద్ద సినిమా. తెలుగు, హిందీ భాషల్లో చేశాం. నేను, షానియల్ కలిసి రాశాం. అనురాగ్ కశ్యప్ మాకు మార్గనిర్దేశనర చేశారు. మృణాల్ అద్భుతమైన నటనని ఇందులో చూస్తారు. ఈ సినిమా అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందడానికి కారణం నిర్మాత సుప్రియ. సునీల్, జాన్వి ఈ సినిమాని మరింత ముందుకు తీసుకెళుతున్నారు. ప్రేక్షకుల మనసుల్లో ఎప్పటికీ గుర్తుండిపోయే పాత్రల్లో నటించడమే నా లక్ష్యం అని అన్నారు. మృణాల్ ఠాకూర్ మాట్లాడుతూ నా మనసుకు దగ్గరైన సినిమా ఇది. హృదయం పెట్టి పనిచేశా. 'సీతారామం' సినిమాని స్వప్నతో, ఇప్పుడు సుప్రియ... మహిళా నిర్మాతలతో కలిసి సినిమా చేయడం చాలా బాగుంది. శేష్ పాత్ర చాలా బాగుంటుంది. ఈ సినిమాకోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నా' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ 14ఏళ్ల కిందట కాలిఫోర్నియాలో శేష్ అన్నను కలిసినప్పుడు ఒక కథ గురించి మాట్లాడుకున్నాం. అక్కడ మొదలైన ప్రయాణం ఈ సినిమా వరకూ చేరింది. నేను ఈ దేశంలో ఉండటానికి కారణం ఆయనే. ఆయన మార్గనిర్దేశకత్వంలోనే ఈ సినిమా చేశానని అన్నారు.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463